
నవభూమి
హైదరాబాద్
15 సెప్టెంబర్,2024 ఆదివారం|పేజీలు:11
www.epaper.navabhoomi.in




## జనసంద్రంగా ఖైరతాబాద్

**ఖైరతాబాద్-నవభూమిప్రతినిధి:** ఖైరతాబాద్‌లోని మహాగణపతిని దర్శించుకొనేందుకు భక్తులు పోటెత్తారు. సెలవురోజు కావడం తో నగరం నుంచే కాకుండా వివిధ జిల్లాల నుంచి తరలిరావ డంతో ఖైరతాబాద్ పరిసరాలు జనసంద్రంగా మారాయి. ఈ ఒక్కరోజే నాలుగున్నర నుంచి ఐదు లక్షలు మంది దర్శించుకు న్నట్లు పోలీసులు తెలిపారు. మహాగపతి నిమజ్జనం ఏర్పాట్లు 16న ఉదయం నుంచే చేయను న్నారు. ఆ రోజు రాత్రి భారీ ట్రాలీపైకి విగ్రహాన్ని ఎక్కించి 17న ఉదయం 6.30 గంటలకు శోభాయాత్ర ప్రారంభించేందుకు ప్రణాళిక సిద్ధం చేశారు. ఈ నెల 17న గణేష్ నిమజ్జనం కోసం పోలీసు శాఖ, జీహెచ్ఎంసీ భారీ ఏర్పాట్లు చేస్తున్నాయి. బాలాపూర్ నుంచి ట్యాంక్‌బండ్ వరకూ ఊరేగింపు మార్గంలో ఎక్కడా ఆటంకాల్లేకుండా 25 వేల మంది పోలీసులు **మిగతా 6లో**

# నాలుక కోస్తాం

## సీఎం రేవంత్ రెడ్డిపై విమర్శలు చేస్తే ఊరుకోం

- కాంగ్రెస్ సీనియర్ నాయకులు తూర్పు జగ్గారెడ్డి
- కండువాలు కప్పే సంస్కృతి ప్రారంభించింది బీఆర్ఎస్
- కాంగ్రెస్ పార్టీ నుండి బీఆర్ఎస్‌లోకి ఎంపీ ఎమ్మెల్యేలను తీసుకున్నప్పుడేమైనాయి ఎథిక్స్?
- హరీష్‌రావును ఎలుగుబట్టి కరిచినట్లుంది.. పిచ్చెత్తినట్టు ప్రవర్తిస్తున్నాడు



**ఖైరతాబాద్ 14, సెప్టెంబర్ (నవభూమి ప్రతినిధి):** రాజకీయాలలో ప్రత్యర్థులపై గెలుపు సాధించాలని ఎవరైనా కోరుకుంటాం, నా రాజకీయ ప్రత్యర్థి నా పై దాడి చేస్తే చూస్తూ ఊరుకోలేను ఖచ్చితంగా తిరిగి దాడి చేస్తా అదే రాజనీతి అని కాంగ్రెస్ సీనియర్ నాయకులు తూర్పు జగ్గారెడ్డి పేర్కొన్నారు. అదేవిధంగా సీఎం రేవంత్ రెడ్డిని రాజకీయంగా నాశనం చేయాలని చూస్తే కేసీఆర్ను ఆయన వదిలిపెట్టడని, రేవంత్ రెడ్డి తన ప్రభుత్వాన్ని నిలబెట్టుకోవాల్సిన అవసరం, ప్రజలకు సేవ చేయవలసిన అవసరం ఉంది కాబట్టి కెసిఆర్ లాంటి రాజకీయ ప్రత్యర్థులను కచ్చితంగా అంతు చూస్తాడని జగ్గారెడ్డి సవాల్ విసిరారు. శనివారం గాంధీభవన్ల జరిగిన ప్రెస్ మీట్ లో ఆయన మాట్లాడుతూ మా సీఎం రేవంత్ రెడ్డిని విమర్శిస్తే ఎంతటివారికైనా తగిన శాస్తి తప్పదని అది కేటీఆర్ కావచ్చు కేసిఆర్ కావచ్చు, నోటికొచ్చినట్టు సీఎంను విమర్శిస్తే చూస్తూ ఊరుకునేది లేదని నాలుక కోస్తామని హెచ్చరించారు. అధికారంలో లేక కేసీఆర్ కేటీఆర్ లకు పిచ్చి ముదిరినట్టుంది కానీ కాంగ్రెస్ నాయకులు కాదు పార్టీ శ్రేణులే సీఎం రేవంత్ రెడ్డి పై ఈగ వాలిన సహించరని జగ్గారెడ్డి హెచ్చరించారు. హరీష్ రావును ఎలుగుబంటి కరిచినట్టు ఉందని జగ్గారెడ్డి ఎద్దేవ చేశారు. నగరంలో ప్రతిష్టాత్మకంగా గణేష్ నవరాత్రి ఉత్సవాలు జరుగుతున్న సందర్భంలో కేసీఆర్ కేటీఆర్ హరీష్ రావులు గణేష్ భక్తుల ఆనందోత్సాహాలపై నీళ్లు జల్లే ప్రయత్నం చేస్తున్నారని విమర్శించారు. గణేష్ భక్తులంతా నిమజ్జల కార్యక్రమాలతో సందడిగా ఉన్నారు బిఅరెస్ వాళ్లేమో ఏదో అరాచకం సృష్టించాలని ప్రయత్నిస్తున్నారని విమర్శించారు. పోలీసులు భార్య పిల్లల్ని కూడా పట్టించుకోకుండా శాంతి భద్రతల కోసం నిరంతరం కష్టపడి పనిచేస్తున్నారు గణేష్ మండపంలో ఎక్కడ చూసినా మనకు పోలీసులు కనిపిస్తూనే ఉన్నారు అని జగ్గారెడ్డి వివరించారు. అధికారంలో లేకపోయేసరికి ఆంధ్రా వాళ్లపై ద్వేషం, తెలంగాణ ప్రజలపై ప్రేమ పుట్టుకొస్తున్నాయని ఇదంతా అధికార దాహం లో భాగమని హేళన చేశారు. ఆంధ్ర ఎమ్మెల్యేలను కండువాలు కప్పి పార్టీలోకి తీసుకున్నది మీ అయ్య కాదా? బిజెపితో కలిసి కాంగ్రెసును అనేకసార్లు టిఆర్ఎస్ వెన్నుపోటు పొడిచిందని అయినప్పటికీ ప్రజలు అర్థం చేసుకుని రాష్ట్రాన్ని ప్రజల కోసం కానుకగా ఇచ్చిన కాంగ్రెస్ పార్టీకి రిటర్న్ గిఫ్ట్ గా అధికారం ఇచ్చారని తెలియజేశారు. 2014 18 మధ్య నలుగురు ఎంపీలు 25 మంది ఎమ్మెల్యేలను గులాబీ కండువాలు కప్పి పార్టీలో చేర్చుకున్న విషయం కెసిఆర్ ఎలా మర్చిపోయాడని ఇప్పుడు నీతులు వల్లించడం చూస్తుంటే దయ్యాలు వేదాలు వల్లించడం అంటే ఇదే అనిపిస్తుందని జగ్గారెడ్డి ఎద్దేవ చేశారు.

ఆంధ్ర ఎంఎల్ఏ లను పార్టీలోకి తీసుకున్నది మీరే, చేపల పులుసు తిన్నది మీరే, ఆంధ్రోళ్ల కి టికెట్ ఇచ్చింది మీరే, ఒక్కసారి అధికారం దూరమయ్యేసరికి వాళ్లకు నిద్ర పట్టడం లేదని విమర్శించారు.



## రేవంత్ రెడ్డి వెంట్రుక కూడా

# పీకలేడు

- చిట్టి నాయుడు.. బుల్లబ్బాయి.. అంటూ ఎద్దేవా
- తన బూతు పురాణాన్ని పునరుద్ఘాటించిన కేటీఆర్

**శేరిలింగంపల్లి-నవభూమి ప్రతినిధి, సెప్టెంబర్ 14:** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వెంట్రుక కూడా పీకలేడని ఆయనతో ఏమీ కాదని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, సిరిసిల్ల ఎమ్మెల్యే కేటీఆర్ వ్యాఖ్యానించాడు. రేవంత్ రెడ్డి చిట్టి నాయుడు.. బుల్లబ్బాయి.. లాంటోడు అంటూ ఎద్దేవా చేశాడు. అమెరికా నుండి వచ్చిన కేటీఆర్ శనివారం కొండాపూర్ లోని కోళ్ల లగ్జూరియా గేటెడ్ కమ్యూనిటీలోని బీఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి విల్లా వద్దకు చేరుకుని మీడియాతో మాట్లాడారు. శేరిలింగంపల్లి ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ కాంగ్రెస్ విధానాలు వచ్చి ఆ పార్టీలో చేరానని చెప్పుకుని నిన్న మొన్నటి నుండి బీఆర్ఎస్ పార్టీలోనే ఉన్నానని చెపుతున్నాడని, పదవీ గండం తప్పించుకోవడానికే కొత్త రాగం ఎత్తుకున్నాడని విమర్శించారు. ఇంతకు నువ్వు ఏ పార్టీలో ఉన్నావో చెప్పు గాంధీ అంటూ కేటీఆర్ ప్రశ్నించాడు. పార్టీ మారిన పది మంది ఎమ్మెల్యేలు అసలు ఏ పార్టీలో ఉన్నారో చెప్పాలని సవాల్ చేశారు. ఎమ్మెల్యే గాంధీ ఫ్యాక్షన్ సినిమా స్టైల్లో కార్ల పక్కన వేలాడుకుంటూ వందమంది రౌడీలను వెంటబెట్టుకుని మా పార్టీ ఎమ్మెల్యేపై దాడి చేయడం హేయమైన చర్య అని అన్నారు. ఇంటిపై దాడి చేశారని, బెడ్ రూమ్ అద్దాలు పగలగొట్టారని ఎవరికైనా ఏమైనా జరిగితే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బాధ్యత వహిస్తాడా లేక గాంధీ బాధ్యతా అని ప్రశ్నించారు. రేవంత్ రెడ్డి చేతకాని దద్దమ్మ, పనికిమాలిన ముఖ్యమంత్రి అంటూ కేటీఆర్ పునరుద్ఘాటించాడు. చంద్రబాబు నాయుడు, వైయస్ రాజశేఖర్ రెడ్డి, కిరణ్ కుమార్ రెడ్డి లాంటి ముఖ్యమంత్రులను ఎదుర్కొన్నామని, నీ లెక్కెంత అంటూ కేటీఆర్ విమర్శించారు. మీడియా సమావేశంలో కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, మాజీ ఎమ్మెల్యే గణేష్ గుప్త, మాజీ ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు, మాజీ కార్పొరేటర్ మాధవరం రంగారావు, శేరిలింగంపల్లి బీఆర్ఎస్ నాయకులు వాలా హరీష్ రావు, రవీందర్ యాదవ్, గోపరాజు శ్రీనివాస్, రోజా, ఉన్నారు.

## ఎమ్మెల్యే గాంధీపై హత్యాయత్నం కేసు

2



# కూన వెంకటేష్ గౌడ్ మృతి తనకు వ్యక్తిగతంగా చాలా పెద్ద లోటు

## కూకట్‌పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్



**కూకట్‌పల్లి, సెప్టెంబర్ 14, (నవభూమి ప్రతినిధి) :** తెలుగుదేశం సీనియర్ నాయకులు కూన వెంకటేష్ గౌడ్ మృతి తనకు వ్యక్తి గతంగా చాలా పెద్ద లోటని కూకట్ పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ విచారం వ్యక్తం చేశారు. శనివారం గాజులరామారంలోని వెంకటేష్ గౌడ్ నివాసానికి వెళ్లిన ఆయన కూన వెంకటేష్ గౌడ్ పార్థివ దేహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వెంకటేష్ గౌడ్ నిబద్ధతతో, నిజాయితీతో రాజకీయాలు నిర్వహించారని కొనియాడారు. వెంకటేష్ గౌడుతో తనకు ప్రత్యేకమైన అనుబంధం ఉన్నదని గుర్తు చేసుకున్నారు అనంతరం ఆయన అంతిమ యాత్రలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు

# గణేష్ నవరాత్రులలో ప్రత్యేక పూజలు





**కుత్బుల్లాపూర్ (నవభూమి ప్రతినిధి)** సూరారం కాలనీ లూయిస్ బ్రెయిలీ భవన్ రోడ్ నెంబర్ 3 లో యంగ్ స్టార్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన గణేష్ నవరాత్రుల్లో భాగంగా శనివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వహించిన ఉదయం గణపతి హెూమం కార్యక్రమంలో స్థానికులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. సాయంత్రం చేసిన ప్రత్యేక పూజలు ఇన్నాల్ యూత్ అసోసియేషన్ సభ్యులు, స్థానిక బస్తీ వాసులు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని తీర్థ ప్రసాదాలను స్వీకరించారు.

# నేడు హుజుర్‌నగర్ ,కోదాడ నియోజకవర్గాలలో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి పర్యటన

**హైదరాబాద్, సెప్టెంబర్ 14, నవభూమి ప్రతినిధి–** ఇటీవల కురిసిన అతిభారీ వర్షాలతో గండ్లుపడిన ప్రాంతాలను సందర్శించ నున్న మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి కోదాడ నియోజకవర్గ పరిధిలోని నడిగూడెం మండలం కాగితం రామచంద్రాపురం గ్రామంలో గండిపడిన సాగర్ ఎడమ కాలువ పరిశీలన కోదాడ మండలం రెడ్లకుంట గ్రామంలో వరదలకు దెబ్బతిన్న ప్రాంతంలో జరుగుతున్న మరమ్మతుల పరిశీలన హుజుర్నగర్ మండలం కరక్కాయలగూడెం మేజర్ కెనాల్ ఏముక్కాల బ్రాంచ్ కెనాల్ కు జరుగుతున్న మరమ్మతుల పరిశీలన మఠంపల్లి మండలం చౌటపల్లి గ్రామ చెరువుకు జరుగుతున్న చెరువు మరమ్మతుల పరిశీలన హుజుర్నగర్ పట్టణంలో జరుగుతున్న ముత్యాలమ్మ జాతరలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించ నున్న మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి నీటిపారుదల శాఖామంత్రి కార్యాలయం నుండి విడుదలైంది.

# ఎమ్మెల్యే గాంధీపై హత్యాయత్నం కేసు

■ ఇద్దరు కార్పొరేటర్లు, ఎమ్మెల్యే కొడుకు, తోడల్లుడు

**శేరిలింగంపల్లి–నవభూమి ప్రతినిధి, సెప్టెంబర్ 14:** ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి ఇంటిపై దాడి కేసును సైబరాబాద్ పోలీసులు సీరియస్ గా తీసుకున్నారు. గచ్చిబౌలి పోలీసులు సుమోటోగా తీసుకుని శేరిలింగంపల్లి ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ, కార్పొరేటర్లు ఉప్పలపాటి శ్రీకాంత్, దొడ్ల వెంకటేష్ గౌడ్ తో సహా మొత్తం 30 మందిపై కేసు నమోదు చేశారు. అరెస్టు చేసిన అనంతరం అదే రోజు సాయంత్రం స్టేషన్ బెయిలు మంజూరు చేశారు.

కాగా తనను చంపడానికి వచ్చారని పేర్కొంటూ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి గచ్చిబౌలి పోలీసులకు లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేశాడు. ఆ ఫిర్యాదు ప్రకారం శేరిలింగంపల్లి ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ, మియాపూర్ డివిజన్ కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్, అల్విన్ కాలనీ డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్, ఎమ్మెల్యే కుమారుడు, తోడల్లుడుపై హత్యాయత్నం కేసు నమోదు చేశారు. 12వ తేదీ మధ్యాహ్నం ఎమ్మెల్యే, ఆయన కుమారుడు, తోడల్లుడు, కార్పొరేటర్లు, అనుచరులు నేరపూరితంగా కోల్ల లక్సూరియా గేటెడ్ కమ్యూనిటీలోకి చొరబడి గేటు ధ్వంసం చేసి, రాళ్లు, టమాటాలు, కోడిగుడ్లు, చెప్పులు విసిరేసి పూల తొట్లు పగులగొట్టి బెడ్ రూములోకి చొరబడడానికి అద్దాలు ధ్వంసం చేశారని కౌశిక్ రెడ్డి ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొన్నారు. తనను ఇంటి వద్దనే చంపుతానని ఎమ్మెల్యే కొడుకు ప్రకటించాడని ఫిర్యాదులో రాశాడు. ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి ఫిర్యాదు మేరకు భారతీయ న్యాయ సంహిత (బిఎన్ఎస్) చట్టం 109(1), 189, 191(2), 191(3), 132, 329, 333, 324(4), 324(5), 351(2), రెడ్ విత్ 190 సెక్షన్ల కింద



గచ్చిబౌలి ఇన్స్పెక్టర్ శ్రీపతి ఆంజనేయులు కేసు నమోదు చేయగా ఎస్ఐ పోసిరెడ్డి మహేందర్ రెడ్డి దర్యాప్తు చేస్తున్నారు.

# అక్రమాలకు పాల్పడుతూ విలేకరులపై నిందలా

■ నిజాలు నిర్భయంగా రాసే విలేఖరులకు అండగా ఉంటాం: బిజెపి నేత పవన్ రెడ్డి

■ అభివృద్ధిని మరిచి వసూళ్లకు అధిక ప్రాధాన్యం సిగ్గు చేటని మండిపాటు

**మేడిపల్లి, నవభూమి, సెప్టెంబర్ 14–** అభివృద్ధిని మరిచి అక్రమ వసూళ్లకు పాల్పడటమే కాకుండా ప్రజల పక్షాన నిజాలు నిర్భయంగా రాస్తున్న విలేఖరులపై పోలీసులకు పిర్యాదులు సిగ్గు చేటని ధ్వజమెత్తిన బిజేపి సీనియర్ నాయకులు పవన్ రెడ్డి. వివరాల్లోకి వెళితే పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని మూడవ డివిజన్లో జరుగుతున్న అక్రమాలపై కథనాలు రాస్తున్న పత్రికా విలేకరులపై కార్పొరేటర్ భర్త పోలీసులకు పిర్యాదు చేయడాన్ని ఖండించిన పవన్ రెడ్డి తమ పార్టీ విలేకరులకు అండగా ఉంటుందని పత్రికా ప్రకటన విడుదల చేశారు. సాయి ప్రియ కాలనీలో ఒక ఫ్లాట్ కు సంబంధించిన విషయంలో అక్రమాలు జరుగుతున్నాయని తెలుసుకున్న ఓ బిజెపి నాయకుడు ఇదేమిటని ప్రశ్నించిన నాయకున్ని కొట్టడంతో అపస్మారక స్థితిలోకి వెళ్లి హాస్పిటల్లో చేరిన విషయాన్ని పవన్ రెడ్డి గుర్తు చేశారు. అనేక అక్రమ వసూళ్లకు పాల్పడుతూ, ప్రభుత్వ స్థలాలు కబ్జా చేసే అక్రమార్కుడికి ప్రజలు తగిన బుద్ధి చెబుతారని హెచ్చరించారు. డివిజన్లో అంతర్గత రోడ్లు అధ్వాన్నంగా ఉన్నాయి, పారిశుద్ధ్య పడకేసింది, అభివృద్ధి అటకెక్కింది, పార్కులను



ప్లాట్లు చేసి అమ్ముకుని ఈశ్వరుడు మాత్రం కోటీశ్వరుడు అయిండని ఎద్దేవా చేశారు. అనేక అక్రమ కేసుల్లో నిందితుడిగా ఉన్న ఇతన్ని వెంటనే అరెస్టు చేసి జైల్లో పెట్టాలని డిమాండ్ చేశారు.

# ఎస్ఐఓ సంస్థ తెలంగాణ 'ట్రేసింగ్ ట్రాజెక్టరీస్'

■ రీ ఇమేజింగ్ ముస్లిం పాలిటిక్స్" అనే అంశంపై అంతర్జాతీయ విద్యా సదస్సు




**హైదరాబాద్, సెప్టెంబర్ 14, నవభూమి ప్రతినిధి–** హైదరాబాద్, భారతదేశం భారతదేశంలోని హైదరాబాద్‌లో "ముస్లిం రాజకీయాల పునర్నిర్మాణం" పేరుతో అంతర్జాతీయ విద్యా సదస్సు జరిగింది. ఈ ల్యాండ్‌మార్క్ ఈవెంట్ ప్రపంచవ్యాప్తంగా ఉన్న పండితులు, కార్యకర్తలు విధాన నిర్ణేతల మధ్య విమర్శనాత్మక మేధో మార్పిడి కొత్త శకాన్ని పెంపొందించడం లక్ష్యంగా పెట్టుకుంది.

సమకాలీన ప్రపంచంలో ముస్లిం రాజకీయ గుర్తింపు, ప్రాతినిధ్యం ఏజెన్సీకి సంబంధించిన సంక్లిష్టమైన బహుముఖ సమస్యలపై ఈ సమావేశం చర్చించింది. ఆలోచింపజేసే సెషన్ల శ్రేణి ద్వారా, పాల్గొనేవారు ముస్లిం సమాజాలు ఎదుర్కొంటున్న సవాళ్లు అవకాశాలను అన్వేషించారు మరింత



న్యాయమైన, కలుపుకొని సమానమైన భవిష్యత్తు కోసం సంభావ్య మార్గాలను పరిశీలించారు.

**ప్లీనరీ సమావేశాలు:**

భారతదేశంలో ముస్లింల రాజకీయ భవిష్యత్తును పునర్నిర్మించడం:.అమీర్–ఎ–జమాత్, సదాతుల్లా హుస్సేనీ భారతదేశంలోని ముస్లిం రాజకీయాల చారిత్రక సమకాలీన సందర్భాలలో గుర్తింపు, ప్రాతినిధ్యం భాగస్వామ్యం అభివృద్ధి చెందుతున్న డైనమిక్‌లను పరిశీలించారు. అతను "ఇస్లాం రాజకీయ ప్రాతిపదికగా న్యాయం యొక్క పునాదిని అందిస్తుంది.

ఈ క్రింది మూడు భాగాల గైర్హాజరు భారతదేశంలోని ముస్లిం సమాజం యొక్క రాజకీయ బలహీనతను సంగ్రహిస్తుంది:–

1. "గుర్తింపు" "స్థానం" గురించి స్పష్టత
2. స్పష్టమైన రాజకీయ దృష్టి
3. ఆచరణాత్మక రాజకీయ కార్యక్రమం"

తెలంగాణ ముస్లిం మైనారిటీ మార్జినలైజేషన్ మధ్య:లి ప్రొ. అమీరుల్లా ఖాన్ (డెవలప్‌మెంట్ ఎకనామిస్ట్, ప్రొఫెసర్, టిఎస్పిఎస్సి బోర్డు సభ్యుడు) రాజకీయ చర్చలు ప్రజల అవగాహనలను రూపొందించనుంది

# ఘనంగా వినాయక చవితి నవ రాత్రులు



**మేడ్చల్ - నవభూమి:** మేడ్చల్ పట్టణంలో శ్రీ వినాయక చవితి నవ రాత్రులు ఘనంగా నిర్వహిస్తున్నారు. మేడ్చల్ మునిసిపల్ పరిధి 3 వ వార్డ్ శ్రీ రాఘవేంద్ర కాలనీ లో ప్రతిష్ఠించిన వరసిద్ధివినాయక మండపం లో 8 వ రోజు శనివారం కాలనీ లోని అందరూ భక్తి శ్రద్ధలతో పూజలు నిర్వహించారు. శనివారం మహా గణపతి కి ప్రధాన అర్చకులు మాధవ శర్మ ఆద్వర్యంలో ప్రత్యేకంగా కుటుంబ సభ్యులు అందరితో కలిసి దంపతుల సమేతంగా పూజలు నిర్వహించి 108 నూట ఎనిమిది రకాల తీపి పదార్థాలు వేరు వేరు ప్రసాదాలతో నివేదించారు ఈ గణేష నవరాత్రులలో ప్రతీ రోజు, స్వామి వారికి కుంకుమార్చనలు,అభిషేకాలు అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్నామని మండప నిర్వహకులు తెలిపారు. ఈ కార్యక్రమం లో కాలనీలోని పిల్లలు ,పెద్దలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు..

# ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డిని పరామర్శించిన మాజీ మంత్రి కెటీఆర్



**కూకట్ పల్లి, సెప్టెంబర్ 14, (నవభూమి ప్రతినిధి) :** హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి ఇంటిపై శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ అనుచరులు జరిపిన దాడి ని బిఆర్ఎస్ కార్యనిర్వాక అధ్యక్షులు, మాజీ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు ఖండించారు. శనివారం ఈ ఘటనకు సంబంధించి వారి నివాసంలో ఆయనతో పాటు కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, మేడ్చల్ జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ఎమ్మెల్సీ శంబిపూర్ రాజు లు కలిసి పరామర్శించారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ మాధవరం రంగారావు, శేరిలింగంపల్లి నియోజకవర్గం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# క్షేమంగా ఇంటికి చేరిన పారిపోయిన విద్యార్థులు

**టేకులపల్లి సెప్టెంబర్ 14 నవభూమి:** మండలంలోని కోయగూడెం ఆశ్రమ పాఠశాల నుంచి శుక్రవారం 8వ తరగతి చదువుతున్న ఇద్దరు విద్యార్థులు పారిపోయి, శనివారం ఉదయం క్షేమంగా ఇంటికి చేరినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. ఇంటిపై బెంగతో పాఠశాల నుంచి శుక్రవారం మధ్యాహ్నం 3గంటల సమయంలో పారిపోయిన ఈసం అభిరామ్, శెట్టిపల్లి గౌతము లక్ష్మీదేవిపల్లి మండలం రేగళ్ల గ్రామపంచాయితీ ఉయ్యాలబడవ వారి సొంత గ్రామానికి రాత్రి చేరుకొని, తల్లిదండ్రులు కొడతారేమోనని వారి పత్తి చేలో ఉన్నారు. తరువాత రాత్రి సమయంలో ఆ గ్రామంలో ఉన్న పాఠశాలకు వెళ్లి పడుకున్నారు. శనివారం ఉదయం స్థానికులు చూసి కుటుంబ సభ్యులకు తెలపడంతో వారు వచ్చి పిల్లలను ఇంటికి తీసుకెళ్లారు. ఎలాంటి ఇబ్బందులు లేకుండా పిల్లలు క్షేమంగా ఇంటికి చేరడంతో కుటుంబ సభ్యులు ఊపిరి పీల్చుకున్నారు. పిల్లలు తల్లిదండ్రులపై బెంగతో ఇంటికి వచ్చినట్లు తెలిపారు. ఈ విషయంపై కోయగూడెం ఆశ్రమ పాఠశాలను ఏటీడబ్ల్యూవో రాధ సందర్శించి పాఠశాల నుంచి వెళ్లి పిల్లల గురించి వివరాలు సేకరించారు.

# స్టాక్ స్ప్లిట్ కోసం సెప్టెంబర్ 23ని రికార్డ్ డేట్‌గా సెట్ చేసింది

**హైదరాబాద్, 14 సెప్టెంబర్ ( నవభూమి):** ఆర్థిక పరిష్కారాలలో అగ్రగామిగా ఉన్న శ్రేష్ఠ ఫిన్‌వెస్ట్ లిమిటెడ్, సబ్-డివిజన్/కి కంపెనీ వాటాదారుల అర్హతను నిర్ణయించే ఉద్దేశ్యంతో కంపెనీ సెప్టెంబర్ 23, 2024 సోమవారం 'రికార్డ్ డేట్'గా నిర్ణయించినట్లు ప్రకటించింది. సెప్టెంబరు 05, 2024న పోస్టల్ బ్యాలెట్ ద్వారా షేర్‌హోల్డర్‌లు ఆమోదించినట్లుగా, రూ.2 ముఖ విలువ కలిగిన ప్రతి షేరు యొక్క విభజన రూ.1 ముఖ విలువ కలిగిన 2 ఈక్విటీ షేర్‌లుగా విభజించబడింది. అంతకుముందు, క్యూ ఐ పి ఇష్యూ ద్వారా రూ. 200 కోట్ల వరకు ఉన్న మొత్తం మొత్తానికి ఒక్కోదానికి %=వ%.1/- ముఖ విలువ కలిగిన ఈక్విటీ షేర్ల సంఖ్యను జారీ చేయడం ద్వారా నిధుల సమీకరణకు తమ బోర్డు ఆమోదం తెలిపిందని కంపెనీ ప్రకటించింది. కంపెనీ సభ్యుల ఆమోదం మరియు ఇతర రెగ్యులేటరీ/చట్టబద్ధమైన ఆమోదాలతో సహా అవసరమైన ఆమోదాల రసీదుకు. ఇటీవల, కంపెనీ 30 జూన్ 2024తో ముగిసిన త్రైమాసికానికి అద్భుతమైన ఆదాయాలను ప్రకటించింది. క్యూ1ఎఫ్ వై25, కంపెనీ కార్యకలాపాల ద్వారా ఆదాయాన్ని రూ. 39.50 కోట్లు, సంవత్సరానికి 1634% వృద్ధి. పిఏటి సంవత్సరానికి 6965% పెరిగింది, రూ. 0.44 (క్యూ1ఎఫ్ వై25, ), నుండి రూ. 31 కోట్లు (క్యూ1ఎఫ్ వై25, ). పీఏటి మార్జిన్లు 19.27% నుండి 78.50%కి పెరిగాయి (క్యూ1ఎఫ్ వై25 శ్రేష్ఠ ఫిన్‌వెస్ట్ లిమిటెడ్ (శ్రేష్ఠ) మరియు ఫెలిక్స్ ఇండస్ట్రీస్ లిమిటెడ్ (ఫెలిక్స్) మధ్యఇప్పటికే ఉన్న వ్యాపార ఏర్పాటుకు కొనసాగింపుగా, పునరుత్పాదక ఇంధనం మరియు సుస్థిరత కార్యక్రమాలను ముందుకు తీసుకెళ్లే లక్ష్యంతో ఫెసిలిటీ అగ్రిమెంట్‌పై సంతకం చేయడం ద్వారా మళ్లీ చేతులు కలిపినట్లు కంపెనీ ఇంతకుముందు ప్రకటించింది. సుస్థిర అభివృద్ధి లక్ష్యంగా పునరుత్పాదక ఇంధనం మరియు స్వచ్ఛమైన నీటి సంబంధిత ప్రాజెక్టులలో రుణాలు ఇవ్వడానికి శ్రేష్ఠ మరింత విస్తరిస్తుంది.

# బాలాజీ నగర్ లో భారీగా వినాయక నిమజ్జనం కార్యక్రమం

- 1,45,000 లడ్డును స్వంతం చేసుకున్న సంతోష్ నాయుడు
- భారిగా నిమజ్జన కార్యక్రమం ఏర్పాటు చేసిన స్థానిక కౌన్సిలర్ గుండ్ల సుజాత మహేందర్ రెడ్డి







**పఠాన్ చెరు - నవభూమి ప్రతినిధి** బొల్లారం మున్సిపల్ పరిధిలోని బాలాజీ నగర్ కాలనీలో భారీగా వినాయక నిమజ్జనం కార్యక్రమం జరిగింది. వినాయక చవితి సందర్భంగా నవరాత్రులు ఘనంగా పూజలు చెసి శనివారం రోజు నిమజ్జనం చేయడం జరిగింది. వినాయక చవితి సందర్భంగా స్థానిక బాలాజీ నగర్ కౌన్సిలర్ గుండ్ల సుజాత మహేందర్ రెడ్డి ఏర్పాటు చేసిన లడ్డును బాలాజీ నగర్ యువకుడు సంతోష్ నాయుడు చేతు లడ్డును 1,45,000 రూపాయలకు లడ్డును స్వంతం చేసుకోగ, అలాగే పాదం దగ్గర ఉంచిన లడ్డును 45000 రూపాయలకు సురేందర్ రెడ్డి స్వంతం చేసున్నారు. ఈ సందర్భంగా భారిగా బాలాజీ నగర్ వాసులు అటపాటలతో ఘనంగా నిమజ్జనం కార్యక్రమం చేసారు. ఈ కార్యక్రమంలో బొల్లారం మున్సిపల్ వైస్ చైర్మన్ అంతిరెడ్డిగారి అనిల్ కుమార్ రెడ్డి,యువత నాయకులు వి. ప్రవీణ్ రెడ్డి, బాలాజీ నగర్ యూత్ సభ్యులు, భారీ ఎత్తున కాలనీ వాసులు, ప్రజలు పాల్గొన్నారు.

# కమిషనర్ మౌనం..అక్రమాలకు ఊతం

- నాగారం టౌన్ ప్లానింగ్ అధికారి మౌనం దాల్చడం అంతర్యమేంటి!?
- అక్రమ షెడ్డు నిర్మాణం దీని వెనక టిఆర్ఎస్ కౌన్సిలర్ భర్త అండ ఉందా!?




**కీసర, సెప్టెంబర్ 14,(నవభూమి న్యూస్):** నాగారం మున్సిపాలిటీ పరిధిలోని మూడో వార్డు చర్లపల్లి లో భారీ అక్రమ షెడ్డు నిర్మాణాలు... ఆపేదెవరు!? ఇక వివరాల్లోకెళ్తే మేడ్చల్ జిల్లా కీసర మండలం నాగారం మున్సిపాలిటీ పరిధిలో అనేక అక్రమ షెడ్ల నిర్మాణాలు వెలుగుచూస్తున్నాయి. ఒక్కొక్క అక్రమ షెడ్డు నిర్మాణానికి ఒక్కొక్క రాజకీయ నాయకుడు అండకాస్తున్నాడని ఆరోపణలు గట్టిగా వినిపిస్తున్నాయి. ఇక వీటిని ఆపాల్సిన కమిషనర్ మాత్రం మౌనం దాల్చడం వెనుక అసలు మతలపు దాగుందనేది అక్కడి స్థానికుల గుసగుసలు గట్టిగానే వినబడుతున్నాయి. ఇకపోతే.. టౌన్ ప్లానింగ్ అధికారి కొత్తగా వచ్చిన తాను కూడా చేసేది ఏం లేక పాత వాళ్ళు చేసిందే తను చేస్తుందా అనే ఆరోపణలు పొగ రాజుకుంటున్నాయి... చర్లపల్లి లో భారీ అక్రమ షెడ్డు నిర్మాణం, జరుగుతుందని అధికారుల దృష్టికి తీసుకెళ్లిన కనీసం చీమకుట్టినట్లైనా లేకపోవడం దీని వెనక బిఆర్ఎస్ కౌన్సిలర్ (భర్త ) రాజకీయంగా తన పరపతిని చూపిస్తుండడం ఒకవైపు ఉంటే ఏకంగా టౌన్ ప్లానింగ్ మేడం గారు మాత్రం చాలా బిజీగా కాలం గడుపుతూ కాలయాపన చేస్తూ వస్తున్నారు...? అసలే నివాస ప్రాంతాన్ని కాస్త ఇండస్ట్రియల్ జోన్ గా మారుస్తూ అనేక అక్రమ షెడ్ల నిర్మాణాలు జరుగుతున్నా.. నాగారం మున్సిపల్ కమిషనర్, టౌన్ ప్లానింగ్ అధికారి ఎందుకు నోరు మెదపటం లేరు!? కాలు కదపటం లేరు!? ఎవ్వరికీ అర్థం కావడం లేదు!? ఇదిలాగే కొనసాగితే నాగారం మున్సిపాలిటీ పరిధిలో నివాస ప్రాంతాన్ని కాస్త అక్రమ షెడ్ల నిర్మాణాలు ఏర్పరుస్తూ ఇండస్ట్రియల్ జోన్ గా మార్చేసే బడా భూ బకాసురులు ఎక్కువైపోవడం ఖాయమని స్థానికులు గగోలు పెడుతున్నారు. ఈ అక్రమ షెడ్ల నిర్మాణాలపై అనేకసార్లు మీడియా కథనాల ద్వారా అధికారుల దృష్టికి తీసుకుపోయినా అధికారులు మాత్రం మౌనం వహించడం వెనుక ఆంతర్యం ఏమిటని స్థానికులు ప్రశ్నిస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు, టౌన్ ప్లానింగ్ అధికారి తగిన చర్యలు తీసుకోకపోతే ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.

# సిక్స్ టీ ఎంఎల్ చాయ్ నూతనంగా ప్రారంభోత్సవం

## ముఖ్యఅతిథిగా జిహెచ్‌ఎంసి కార్పొరేటర్ కొప్పుల నరసింహారెడ్డి



**ఎల్బీనగర్-నవభూమి:** మన్సూరాబాద్ సహారా ఎస్టేట్, అయ్యప్ప ఆలయం ఎదురుగా, సిక్స్ టి ఎమ్ ఎల్ చాయ్ ఘనంగా స్థానిక కార్పొరేటర్ కొప్పుల నరసింహారెడ్డి చేతుల మీదుగా ప్రారంభోత్సవం, సంతోష్ కుమార్ మాట్లాడుతూ, మా ప్రత్యేకతలు, యూత్ కు, పిల్లలకు, ఫ్యామిలీ మెంబర్స్ కు, ఎక్కువగా ఇష్టపడుతున్న అంబియన్స్, చాట్, చైనీస్, కాఫీ, లెమన్ టీ, ఆర్గానిక్, రుచికరంగా, అందిస్తున్నాము అని తెలియజేశారు, ఈ కార్యక్రమంలో, కస్టమర్స్ స్థానిక ప్రజలు, అధిక సంఖ్యలోపాల్గొన్నారు.


# మహా అన్నదాన కార్యక్రమం

## ముఖ్యఅతిథిగా జిహెచ్‌ఎంసి కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి



**ఎల్బీనగర్-నవభూమి:** మహా గాయత్రి జిహెచ్‌ఎంసి లేఅవుట్ అసోసియేషన్ వినాయక చవితి ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహణ,ఈ కార్యక్రమానికి,అధిక సంఖ్యలో భక్తులు,వచ్చేసి, తీర్థప్రసాదాలను, స్వీకరించనైనది కార్పొరేటర్ మాట్లాడుతూ దానంలో దానం అన్నదానం గొప్పది ఈ కార్యక్రమాలు పుణ్యక్షేత్రాలలో ప్రతిరోజు నిర్వహించడం జరుగుతోంది ఆకలి తీర్చిన వారికి పరోక్షంగా ఆ భగవంతుడు ఆర్థిక ధన అభివృద్ధి కలగజేస్తాడు, పూర్వకాలము నుండి అన్నం అడిగిన వారికి దానం చేసిన వారిని మనం చూస్తూనే ఉన్నాము అదే తరహాలో వినాయక ఉత్సవాలలో కూడా అన్నదాన కార్యక్రమం నిర్వహించిన వారికి సకల పనులు సక్రమంగా జరుగును అని తెలియజేశారు ఈ కార్యక్రమంలో కాలనీ అధ్యక్షులు, సతీష్ కుమార్, ఉత్సవ కమిటీ అధ్యక్షులు, దేవ్ సింగ్, జనరల్ సెక్రెటరీ, లింగం, సతీష్ కుమార్, చుక్కారెడ్డి,రంగారెడ్డి,మధు, రామ్ రెడ్డి, జగ్గారెడ్డి,శంకర్, భగవంతు, బలరాం రెడ్డి రంగారెడ్డి, ఉమాకాంతరావు, కాలనీవాసులు, భక్తులు, తదితరులు పాల్గొన్నారు

# గణనాథునికి లక్ష పూల పూజ



**మేడ్చల్ - నవభూమి:** మేడ్చల్ మున్సిపాలిటీ పాత గ్రామపంచాయతీ వద్ద ఏర్పాటు చేసిన వినాయక మండపంలో వివేకానంద యూత్ అధ్యక్షుడు కానుకంటి వెంకటేష్ వంజరి అధ్వర్యంలో లక్ష పూల పూజ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో వివేకానంద యూత్ సభ్యులు,సీనియర్ యూత్ సభ్యులు,కాలనీ వాసులు పాల్గొన్నారు.కాలనీ వాసులు,మహిళా సభ్యులు రానున్న రోజుల్లో వివేకానంద యూత్ ఆధ్వర్యంలో మరిన్ని పూజ కార్యక్రమాలు నిర్వహించాలని సంతోషం వ్యక్తం చేశారు.

# పటాన్ చెరులో ప్రైవేటు పాఠశాలల గురుపూజోత్సవ కార్యక్రమం

- నవ సమాజ నిర్దేశకులు ఉపాధ్యాయులు
- ప్రైవేట్ పాఠశాల ఉపాధ్యాయులకు సొంత నిధులతో 5 లక్షల రూపాయల ఉచిత ప్రమాద బీమా
- పఠాన్ చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి








**పటాన్ చెరు - నవభూమి ప్రతినిధి-** పటాన్ చెరు నియోజకవర్గంలో ప్రైవేటు పాఠశాలల గురుపూజోత్సవ కార్యక్రమం ఏర్పాటు చేసారు. నవ సమాజ నిర్దేశకులైన ఉపాధ్యాయుల సంక్షేమానికి కట్టుబడి ఉన్నామని, పటాన్ చెరు నియోజకవర్గంలోని ప్రైవేటు పాఠశాలల్లో విధులు నిర్వహిస్తున్న 3000 మంది ఉపాధ్యాయులకు సొంత నిధులచే ఐదు లక్షల రూపాయల ఉచిత ప్రమాద బీమా అందించబోతున్నట్లు పటాన్ చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు. పటాన్ చెరు డివిజన్ పరిధిలోని జిఎంఆర్ కన్వెన్షన్ సెంటర్లో ఏర్పాటుచేసిన పటాన్ చెరు నియోజకవర్గస్థాయి ప్రైవేటు పాఠశాలల గురుపూజోత్సవ కార్యక్రమానికి పఠాన్ చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. ప్రపంచంలో అత్యంత ప్రభావితమైన వృత్తి ఉపాధ్యాయ వృత్తి అన్నారు. ప్రతి విద్యార్థిని భావి భారత పౌరులుగా తీర్చిదిద్దే గురుతర బాధ్యత పద్యాల పై ఉందన్నారు.విద్యతో పాటు క్రీడలపై ఆసక్తి పెంపొందించేలా ప్రతి పాఠశాల యాజమాన్యం చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. నియోజకవర్గంలోని ప్రైవేటు పాఠశాలల సంక్షేమానికి సంపూర్ణ సహకారం అందిస్తామని తెలిపారు. భవిష్యత్తులోను అండగా ఉంటామని తెలిపారు. అనంతరం ఉత్తమ ఉపాధ్యాయులను సన్మానించారు. ఈ సందర్భంగా ఆయా పాఠశాలల ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరిని అలరించాయి. ఈ కార్యక్రమంలో ప్రైవేటు పాఠశాలల యాజమాన్యాల సంక్షేమ సంఘం రాష్ట్ర ముఖ్య సలహాదారు శేఖర్ రావు, రాష్ట్ర కోశాధికారి రాఘవేంద్ర రెడ్డి, నియోజకవర్గ అధ్యక్షులు సాయి తేజ, ప్రధాన కార్యదర్శి నాగిరెడ్డి, ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు, విద్యార్థులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

# స్వయం ఉపాధితో నలుగురికి ఉపాధి కల్పించాలి

- కాంగ్రెస్ పార్టీ యువనేత మల్ రెడ్డి అభిషేక్ రెడ్డి
- ఇబ్రహీంపట్నంలో న్యూ లక్కీ రెస్టారెంట్ ప్రారంభం








**ఇబ్రహీంపట్నం, సెప్టెంబర్ 14 (నవభూమి ప్రతినిధి):** యువత ఉద్యోగన్వేషణలో కాలయాపన చేయకుండా స్వయం ఉపాధి పొందుతూ మరో నలుగురికి ఉపాధి కల్పించాలని కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు మల్ రెడ్డి అభిషేక్ రెడ్డి సూచించారు. ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీ కేంద్రంలోని పోలీస్ స్టేషన్ ఎదురుగా న్యూ లక్కీ రెస్టారెంట్ ను యాచారం మాజీ ఎంపీపీ రాచర్ల వెంకటేశ్వర్లు, రెస్టారెంట్ నిర్వాహకులు యార శేఖర్ , జమ్మ విష్ణు , అచ్చన గణేష్ , శ్రీకాంత్ లతో కలిసి శనివారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మల్ రెడ్డి అభిషేక్ రెడ్డి మాట్లాడుతూ యువత స్వయం కృషితో ఎదిగి ఆర్థికంగా అభివృద్ధి చెందాలని అన్నారు. ఉద్యోగాల కోసం పరితపించకుండా స్వయంగా ఉద్యోగ అవకాశాలు కల్పించుకునే ఆలోచన ధోరణి అలవర్చుకోవాలని చెప్పారు. రెస్టారెంట్ నిర్వాహకులు నాణ్యత ప్రమాణాలు పాటించి భోజన ప్రియులకు నాణ్యమైన భోజనం అందించాలని సూచించారు. ఇబ్రహీంపట్నంలో నూతన రెస్టారెంట్ ను ప్రారంభించిన యజమానులను ఆయన అభినందించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ కప్పరీ స్రవంతి చందు, ఏసీపీ కెవిపి రాజు, సీఐ సత్యనారాయణ, కాంగ్రెస్ నేతలు పొలమోని రామకృష్ణ, భరత్ రెడ్డి, శేఖర్, రంజిత్ పాల్గొన్నారు.

# భారీ ఎత్తున కాంగ్రెస్ పార్టీ నాయకులకు తరలి రావాలి: కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు రమణారెడ్డి



**మేడ్చల్ - నవభూమి:** నేడు తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ నూతన అధ్యక్షులుగా ఎమ్మెల్సీ బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ బాధ్యతలు చేపట్టనున్నట్లు మేడ్చల్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రమణారెడ్డి తెలిపారు హైదరాబాదులో గాంధీభవన్‌లో మధ్యాహ్నం రెండు గంటలకు బాధ్యతలు స్వీకరించనున్నట్లు రమణారెడ్డి చెప్పారు. ఈ కార్యక్రమానికి మేడ్చల్ మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ,ముఖ్య నాయకులు, వివిధ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, మాజీ ఎంపీటీసీలు, జడ్పిటిసిలు, మాజీ సర్పంచ్ లు ప్రతి ఒక్కరు హాజరై కార్యక్రమానికి విజయవంతం చేయాలని రమణారెడ్డి కోరారు . కార్యక్రమము లో కాంగ్రెస్ పార్టీ జిల్లా సీనియర్ నాయకులు గౌడవెల్లి బాల్ రెడ్డి పాల్గొన్నారు

# పలు ప్రాంతాలలో గణేశుని పూజల్లో పాల్గొన్న కార్పొరేటర్ మాధవరం రోజా దేవి రంగారావు





**కూకట్‌పల్లి, సెప్టెంబర్ 14, (నవభూమి ప్రతినిధి) :** గణేష్ నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకుని వివేకానంద నగర్ డివిజన్ పరిధిలోని పలు ప్రాంతాలలో ఏర్పాటు చేసిన గణేష్ మండపాలను స్థానిక కార్పొరేటర్ మాధవరం రోజాదేవి రంగారావు దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా డివిజన్ పరిధిలోని రామకృష్ణ స్ట్రీట్, ఈనాడు కాలనీ, శ్రీరామ యూత్ అసోసియేషన్ సుమిత్ర నగర్, యువతరం యూత్ అసోసియేషన్, వెంకటేశ్వర నగర్ 35 బ్లాక్, బాలకృష్ణ నగర్, రామారావు నగర్, హనుమాన్ టెంపుల్, వెంకటేశ్వర నగర్ వీకర్ సెక్షన్, మల్లికార్జున వెల్ఫేర్ అసోసియేషన్ వెంకటేశ్వర నగర్, ఆంజనేయ స్వామి టెంపుల్ వెంకటేశ్వర నగర్, ఆల్విన్ కాలనీ ఫేస్ వన్ త్రీ టెంపుల్స్, ఆల్విన్ కాలనీ ఫేస్ వన్ వెల్ఫేర్ అసోసియేషన్, లలో ఏర్పాటు చేసినటువంటి వినాయక మండపాల దగ్గర స్థానిక వెల్ఫేర్ అసోసియేషన్ నాయకులు భక్తులతో కలిసి వినాయకునికి పూజలు చేశారు. అనంతరంం అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

# సిఎల్‌సిని అడ్డగించిన దళిత, ఆదివాసీ సంఘం

**కొత్తగూడెం సెప్టెంబర్ 14 నవభూమి ప్రతినిధి:** కరకగూడెం వెళ్తున్న సీఎల్సీ కార్యకర్తలను దళిత ఆదివాసీ సంఘం శనివారం అడ్డుకున్న సంఘటన చోటు చేసుకుంది. సి ఎల్ సి ని అడ్డుకుని వినతిపత్రం ఇచ్చారు. ఇటీవల కర్కగూడెం అటవీప్రాంతంలో జరిగిన కాల్పుల్లో మావోయిస్టులు ఎలా చనిపోయారో తెలుసుకునేందుకు సీపీఐ మావోయిస్టు పార్టీకి మద్దతుగా ఫాక్ట్ ఫైండింగ్ కమిటీ ని ఏర్పాటు చేయడంతో జిల్లా పోలీసులు వారిని ప్రశ్నించేందుకు తాత్కాలికంగా ఆపారు.

# బాలగంగాధర్ తిలక్, సర్దార్ వల్లభాయ్ పటేల్‌ని స్ఫూర్తిగా తీసుకోవాలి

- శ్రీరాములు అందెల
- హిందూ ఉత్సవ్ సమితి గణపయ్యను దర్శించుకున్న అందెలా శ్రీరాములు



**మహేశ్వరం నవభూమి ప్రతినిధి :** మహేశ్వరం నియోజకవర్గం మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పదో డివిజన్ లోని హిందూ ఉత్సవ సమితి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసినటువంటి బొజ్జ గణపయ్యను రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మహేశ్వరం నియోజకవర్గ ఇన్చార్జ్ అందెల శ్రీరాములు యాదవ్ దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు ఈ సందర్భంగా శ్రీరాములు మాట్లాడుతూ ప్రతి ఒక్క హిందువు బాలగంగాధర్ తిలక్ మరియు సర్దార్ వల్లభాయ్ పటేల్ ని స్ఫూర్తిగా తీసుకోవాలని వారు ధర్మం కోసం మరియు దేశం కోసం ఎంతో చేశారని తెలియజేశారు ఈ కార్యక్రమంలో కంటెస్టెడ్ కార్పొరేటర్ ధ్యాసాని





తిరుపతిరెడ్డి, సీనియర్ అడ్వకేట్ అశోక్, బీజేవైఎం నాయకులు రవీందర్ రెడ్డి, శ్రీనివాస్ గుప్త, కేశవరెడ్డి, కృష్ణారెడ్డి, ప్రశాంత్ రెడ్డి, సతీష్ గౌడ్, బిజెపి, బీజేవైఎం నాయకులు మరియు కాలనీవాసులు పాల్గొన్నారు

# తొమ్మిదిన్నర నెలలుగా అసమర్ధుడి జీవనయాత్రలా రేవంత్ ప్రభుత్వం కొనసాగుతుంది

- పార్టీ ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి ఇంటి వద్ద మీడియాతో మాట్లాడిన బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

**హైదరాబాద్, సెప్టెంబర్ 14, నవభూమి ప్రతినిధి-** .100 రోజుల్లో ఆరు గ్యారెంటీలు అమలు చేస్తామని, రెండు లక్షలు రుణమాఫీ అని చెప్పి,రెండు లక్షల ఉద్యోగాలు అని చెప్పి అన్ని వర్గాలను మోసం చేసిండు రేవంత్ రెడ్డి.. ముఖ్యమంత్రి స్వయంగ ఎమ్మెల్యేల ఇంటికి చేరి కాళ్లు పట్టుకొని మరి కండువాలు కప్పుతాడు...పది మంది ఎమ్మెల్యేలు పోయారు ఇంకా వస్తారు అని కాంగ్రెస్ మంత్రులు నుండి ఎమ్మెల్యేల వరకు మాట్లాడుతారు..హైకోర్టు తీర్పు తర్వాత కాంగ్రెస్ లో భయం మొదలైంది ఫిరాయింపులపై స్పీకర్ ని కలిసి సుప్రీంకోర్టు తీర్పులను సైతం ఉటంకిస్తూ పిర్యాదు చేసినం.. దానం నాగేందర్, తెల్లం వెంకట్రావ్, కడియం శ్రీహరి మీద డిస్ క్వాలిఫై పిటిషన్ వేసిందే కౌశిక్ రెడ్డి.. బీఆర్ఎస్ పార్టీ తరపున హైకోర్టు జస్టిస్ కి కృతజ్ఞతలు చెబుతున్న.. పార్టీ ఫిరాయించిన ఎమ్మెల్యేలను రాళ్లతో కొట్టి చంపడి చావు డప్పులు కొట్టండి అని మాట్లాడి0దే రేవంత్ రెడ్డి.. హైకోర్టు తీర్పు వచ్చిన రోజు అరికెపుడి గాంధీని %జూఖఎ% చైర్మన్ గా నియమిస్తూ ప్రకటన చేశారు.. ప్రజాస్వామ్య విలువలు తుంగలో తొక్కుతూ ఎలా చేస్తారు అని ప్రశ్నిస్తే పోలీసుల అండతో ఎమ్మెల్యే ఇంటి మీద దాడికి దిగారు.. ఈ రకమైన గుండాగిరి పదేళ్లలో ఎప్పుడు లేదు.. ఫ్యాక్షన్ సినిమాలు తలపించేలా వచ్చారు..శాతగాని ముఖ్యమంత్రి వల్లనే ఇదంతా జరుగుతుంది రేపు జరగరానిది జరిగితే ఎవరు భాద్యత వహిస్తారు. ముఖ్యమంత్రి ఎక్కడ ఉన్నాడో తెలియదు.. పార్టీ మారిన ఎమ్మెల్యేలు ఇప్పటికైన చెప్పాలి ఏ పార్టీలో ఉన్నారో.. గ్యారెంటీలు అమలు చేయాలని అడిగితే ఇలాంటి హైడ్రామాలు చేస్తున్నారు.. నీలాంటి పనికిమాలిన ముఖ్యమంత్రులను చూశాం పైశాచిక ఆనందం కోసమే ఇదంతా రేవంత్ చేస్తున్నాడు.. ఇవన్నీ



తిరిగి రేవంత్ కి తిరిగి చుట్టుకుంటాయి.. అధికారం ఎవరికి శాశ్వతం కాదు.. దాడి జరిగినప్పుడు ఇక్కడ విధుల్లో విఫలం అయిన పోలీసులను సస్పెండ్ చేయాలని డిజిపి ని డిమాండ్ చేస్తున్నాము... మా ఎమ్మెల్యేలను అరెస్ట్ చేసి అర్ధరాత్రి వరకు తిప్పితే తెలంగాణ ప్రజలు మొత్తం మా వెంట నిలిచారు.. ముఖ్యమంత్రి సొంత జిల్లాలోనే తెలంగాణ ప్రజల పౌరుషం చాటారు.. నిన్న మముల్ని హౌజ్ అరెస్ట్ చేసి గాంధీని రక్షణ కల్పించారు గాంధీని హౌజ్ అరెస్ట్ చేస్తే ఇలాంటి సంఘటనలు జరిగేవి కావు కాదు..హైదరాబాద్ లో పదేళ్లలో శాంతి భద్రతలు అద్భుతంగా మెయింటైన్ చేసాము. హైదరాబాద్ లో ఉన్న ప్రజలు అందరు మా వారే.. ప్రాంతీయతత్వం మీద దాడులు గతంలో లేవు ఇప్పుడు ఉండవు...బీఆర్ఎస్ పార్టీకి హైదరాబాద్ ప్రజలు అండగా నిలిచారని రేవంత్ కక్ష సాధింపు చర్యలు చేపడుతున్నారు. కాంగ్రెస్ లో ఎందుకు చేరినవ్ దిక్కుమాలిన %జూఖఎ% పదవి కోసం ఇలాంటి మాటలు మాట్లాడిన గాంధీకి సిగ్గుండాలి.. ఒక్కసారి నియోజకవర్గ ప్రజలను అడిగితే గాంధీ ఏపార్టీలో ఉన్నాడో చెబుతారు..






# విఘ్నేశ్వరుని ప్రత్యేక పూజల్లో పాల్గొన్న సత్యం శ్రీరంగం





**కూకట్ పల్లి, సెప్టెంబర్ 14, (నవభూమి ప్రతినిధి) :** వినాయక నవరాత్రి ఉత్సవాల సందర్భంగా కూకట్ పల్లి నియోజక వర్గం బాలాజీ నగర్ డివిజన్ సేవాలాల్ నగర్ లోని ప్రసన్నంజనేయ దేవాలయంలో, అల్లాపూర్ డివిజన్ రామరావు నగర్, న్యూ రామరావు నగర్, వివేకానంద కాలనీ, పర్వత్ నగర్ లలోని పలు వినాయక మండపాలను శనివారం టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం, బి బ్లాక్ అధ్యక్షులు తూము వేణులు దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో బాలాజీ నగర్ డివిజన్ అధ్యక్షులు కృష్ణ రాజ్‌పుత్, అల్లాపూర్ డివిజన్ అధ్యక్షులు మొయినుద్దీన్, డివిజన్ వర్కింగ్ ప్రెసిడెంట్ నర్సింహా యాదవ్, మస్తాన్ రెడ్డి, కనకయ్య, గిరిధర్, శంకర్ నాయక్, ఖైలా, బోస్, పవన్, శ్రీకాంత్, ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# వేరు వేరు ఘటనలో ఇద్దరి ఆత్మహత్య





**పఠాన్ చెరు - నవభూమి ప్రతినిధి** గుమ్మడిదల పోలీస్ స్టేషన్ పరిధిలో ఇద్దరు వ్యక్తులు వేరు వేరు ఘటనలో ఆత్మహత్య చేసుకునట్టు పోలీసులు ఓ ప్రకటనలో తెలిపారు. ఒరిస్సా రాష్ట్రానికి చెందిన డిభాకర్ బెహ్రా అనే వ్యక్తి తన నివాసం ఉండే గది పక్కన ఉన్న ఖాళీ గదిలో ఉరి వేసుకొని చెయిపోయాడని మృతుడి అన్న ఇచ్చిన పిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తునట్టు తెలిపారు. అదేవిదంగా రాక్స్ అండ్ రాక్స్ పరిశ్రమ వెనుకాల సుమారు 35-40 సంవత్సరాల వయస్సుగల ఒక గుర్తు తెలియని వ్యక్తి చెట్టుకు ఉరి వేసుకొని చనిపోయినట్లు పంచాయతీ సిబ్బంది ఇచ్చిన పిర్యాదుతో కేసు నమోదు చెసి దర్యాప్తు చేస్తునట్టు ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# సోనీ ఆచార్జి 54వ ప్రపంచ వరల్డ్ రికార్డ్ సాధించడం అభినందనీయం







**హైదరాబాద్, సెప్టెంబర్ 14, నవభూమి ప్రతినిధి** సోనీ ఆచార్జి 54వ ప్రపంచ వరల్డ్ రికార్డ్ సాధించడం అభినందనీయమని కేంద్ర మాజీ మంత్రి డాక్టర్ సముద్రాల వేణుగోపాల చారి అన్నారు శనివారం నాడు సోమాజిగూడ ప్రెస్ క్లబ్ లో మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ 54 అవార్డులు సాధించటం గొప్ప విషయం అని ఒరిస్సా రాష్ట్రానికి చెందిన నటి సోనాలి ఆచార్జి అందనియమని ఆయన అన్నారు విజువల్ టు మండలాటు నేర్చుకుని ఏడు ఫీట్ల పొడవు 11.3 వెడల్పు తో శ్రీ వెంకటేశ్వర స్వామి బొమ్మ గీయడం వరల్డ్ రికార్డుగా నమోదు కావటం హర్షించదగ్గ విషయమని ఆయన అన్నారు సీనియర్ ఐఏఎస్ అధికారి సుబ్రమణ్యం మాట్లాడుతూ సాధన చేస్తే సాధ్యం కానిది ఏదీ లేదంటూ ఆయన అన్నారు సోనాలి ఆచార్జిని అభినందించారు సభా అధ్యక్షులుగా లయన్ కె.వి.రమణారావు వ్యవహరించారు సోనాలి ఆచార్జి అవార్డుకు ఎంపిక అవడం గొప్ప విషయం అన్నారు ఈ కార్యక్రమంలో శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు

# స్వామివారిని దర్శించుకున్న నైమిశారణ్యం పీఠాధిపతి

## ■ వెంకటేశ్వరునికి ఘనంగా ప్రత్యేక పూజలు





**ఎర్రుపాలెం,నవభూమి, సెప్టెంబర్ 14:** తెలంగాణ తిరుపతిగా ప్రసిద్ధిగాంచిన స్వయంభు జమలాపురం శ్రీ వెంకటేశ్వర స్వామి వారి ఆలయమును శనివారం నైమికారణ్యం పీఠాధిపతి శ్రీశ్రీ బాల బ్రహ్మానంద సరస్వతి స్వామి దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ అర్చకులు, అధికారులు ఆయనకు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. ఆలయ ప్రధాన అర్చకులు ఉప్పల శ్రీనివాస్ శర్మ ఆధ్వర్యంలోవెంకటేశ్వర స్వామి వారికి తెల్లవారు జాముననే సుప్రభాత సేవ,పంచా మృతాలతో సర్వంగా భిషేకం ఘనంగా నిర్వహించి స్వామివారికి ముత్యాల కవచ అలంకారము చేసి భక్తులకు దర్శనం కల్పించారు.ఉదయం 9 గంటలకు నైమిశారన్యం పీఠాధిపతి శ్రీ శ్రీ బాల బ్రహ్మానంద సరస్వతి స్వామి వారు శ్రీవారి ఆలయాన్ని దర్శించు కున్నారు.అనంతరం ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన వేదికపై శ్రీ వెంకటేశ్వర వైభవం అంశంపై అనుగ్రహ భాషణం భక్తులకు అందించినారు.ఆయన చేతుల మీదుగా భక్తులకు తీర్థ ప్రసాదాలను అందించారు.ఈ కార్య క్రమంలో కార్యనిర్వా హణాధికారి కొత్తూరు జగన్ మోహన్ రావు, ఆలయ వ్యవస్థాపక ధర్మకర్త ఉప్పలశ్రీరామ చంద్ర మూర్తి,అర్చకులు, సిబ్బంది,వేద పండితులు, గ్రామస్తులు,భక్తులు పాల్గొ న్నారు.స్వామివారి నిత్య అన్నదాన సత్రంలో సుమారు 500 మందికి అన్నదానం నిర్వహించారు. జమలాపురం గ్రామస్తులు భక్తుల సహకారంతో నిర్వహిస్తున్న శ్రీ వెంకటేశ్వర సేవా సమితి అన్నదాన సత్రంలో సుమారు 800 మందికి ఉచిత అన్నదానం కమిటీ సభ్యులు అందించారు.

# జనసంద్రంగా ఖైరతాబాద్

**(1వపేజీ తరువాయి)**15 మంది బల్దియా ఉద్యోగులు విధుల్లో ఉండనున్నారు. అన్ని శాఖల సమన్వయం కోసం బంజారాహిల్స్‌లోని కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో ప్రత్యేక కంట్రల్‌రూము ఏర్పాటు చేస్తున్నారు. ఈ మేరకు డీజీపీ డాక్టర్ జితేందర్, నగర కొత్వాల్ సీవీ ఆనంద్, జీహెచ్‌ఎంసీ కమిషనర్ ఆమ్రపాలి, రాచకొండ సీపీ సుధీర్‌బాబు, కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి ప్రత్యేక బస్సులో ఊరేగింపు మార్గాన్ని పరిశీలించారు. అనంతరం బాలాపూర్ గణపతిని దర్శించుకున్నారు. మహా నిమజ్జనానికి రవాణాశాఖ వాహనాలను సిద్ధం చేసింది.హైదరాబాద్, రంగారెడ్డి, మేడ్చల్-మల్కాజిగిరి జిల్లాల పరిధిలో దాదాపు 4వేల వాహనాల కోసం ప్రణాళిక సిద్ధం చేశామని హైదరాబాద్ జేటీసీ రమేష్ తెలిపారు. వాహనాలు కావాల్సిన వారు ఆయా జిల్లాల రవాణాశాఖ అధికారులను సంప్రదించాలని సూచించారు.

# సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్ సేవా కార్యక్రమం

**కొత్తగూడెం సెప్టెంబర్ 24 నవభూమి జిల్లా బ్యూరో:** తెలంగాణ సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్ సభ్యుల ఆర్థిక సహకారంతో విద్యా నగర్ కాలనీ లో ఉన్న న్యూస్ 45 విలేకరి ఎస్ కరుణాకర్ ప్రమాదవశాత్తు జారిపడటం వలన కాలుకు ఫ్రాక్చర్ అయి ఇంటికే పరిమితమై వుండటం వల్ల ఒక 25 కిలోల రైస్ బాగ్, నిత్యావసర వస్తువులు అందించటం జరిగింది. ఈ సందర్భంగా సెక్రటరీ సురేష్ కుమార్ మాట్లాడుతూ అసోసియేషన్ ద్వారా అందించే చిన్న సహాయాన్ని స్వీకరించాలని అలాగే కరుణాకర్ త్వరగా కోలుకోవాలని కోరారు. అధ్యక్షులు కొల్లు నాగేశ్వరరావు మాట్లాడుతూ కరుణాకర్ గత పది సంవత్సరాలుగా తెలుసు అని వారికి ప్రమాదం జరిగిన విషయం వాట్సాప్ గ్రూప్ లో తెలిసిందని, వారు అసోసియేషన్ ద్వారా జరిగే సేవా కార్యక్రమాలు ఎప్పటికప్పుడు వారి న్యూస్ ఛానల్ ద్వారా సమాజానికి తెలియజేసే వారని అలా తెలియజేయడం వలన సేవా కార్యక్రమాలు చేయాలి అని అనుకునేవారు. మా అసోసియేషన్ లో సభ్యులు కాకపోయినా మా ద్వార సేవా కార్యక్రమాలు చేసేవారని తెలిపారు. అలాగే ముందు ముందు కూడా మేము చేసే కార్యక్రమాలు అన్నింటినీ అన్ని న్యూస్ పేపర్ల ద్వారా సమాజానికి తెలియజేయాలని పాత్రికేయ మిత్రులందరికీ విజ్ఞప్తి చేశారు. ఆ విధంగా మేము చేసే సేవా కార్యక్రమాలులో మీరు కూడా భాగస్వాములు అవుతారు అని తెలిపారు. కరుణాకర్ త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో సభ్యులు డాక్టర్ రమణాచారి, ధర్మారావు, శివ రామక్రిష్ణ, విజయమోహన్, కామేశ్వరరావు, సోమశేఖర్ రావు, గురుమూర్తి, నజీర్ తదితరులు పాల్గొన్నారు.

# బాలాజీ నగర్‌లో ఘనంగా పూజలందుకున్న ఏకదంతుడు

## ప్రత్యేక పూజలు పాల్గొన్న గొట్టిముక్కల వెంకటేశ్వరరావు



**కూకట్ పల్లి, సెప్టెంబర్ 14, (నవభూమి ప్రతినిధి) :** వినాయక నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకుని బాలాజీ నగర్ డివిజన్ లో మహోద్యుత్ యూత్ అసోసియేషన్, మూసాపేట డివిజన్, భరత్నగర్ కాలనీలో యువ సేన యూత్ అసోసియేషన్ వారు ఏర్పాటు చేసిన ఏకదంతుడికి కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గొట్టిముక్కల వెంకటేశ్వర రావు పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మోరా నవీన్, సన్నీ, పీటర్, ఆశిష్ యాదవ్, చిన్ని, ఈశ్వర్, గౌతమ్, రోహిత్, మనీష్ పాల్గొన్నారు.

# మండపాల వద్ద ఏర్పాటు చేసిన అన్నదానం కార్యక్రమంలో పాల్గొన్న కాంగ్రెస్ నాయకులు సొంటి పున్నారెడ్డి





**కుత్బుల్లాపూర్ ( నవభూమి ప్రతినిధి)** నియోజక వర్గం లో రోజు గణేష్ నవరాత్రుల సందర్భంగా 125 డివిజన్ గాజులరామారంలో గల వివిధ కాలనీలలో గణేష్ మండపంలో కమిటీ సభ్యుల ఆహ్వానం మేరకు అన్నదాన కార్యక్రమంలో పూజా కార్యక్రమంలో పాల్గొన్న .టిపిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ,కుత్బుల్లాపూర్ కాంగ్రెస్ నాయకులు సొంటిరెడ్డి పున్నారెడ్డి తదితరులు పాల్గొన్నారు

# బీసీ కమిషన్ చైర్మన్ నిరంజన్‌ని మర్యాద పూర్వకంగా కలసిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు ముప్పు బిక్షపతి



**ఖైరతాబాద్, సెప్టెంబర్ 14 (నవభూమి ప్రతినిధి ),** బీసీ కమిషన్ చైర్మన్ నిరంజన్ ను మార్యాద పూర్వకంగా కలసిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు ముప్పు బిక్షపతి ఈ సందర్భంగా ఆయునకు శుభాకాంక్షలు తెలియజేసారు పలు అంశాలగురించి చర్చించారు

# 29 వ సంవత్సర గణేష్ ఉత్సవలు-అన్నదాన కార్యక్రమం

■ వనస్థలి కార్పెంటర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో







**వనస్థలిపురం నవభూమి ప్రతినిధి :** సచివాలయనగర్, రాఘవేంద్ర గుడి దగ్గర, వనస్థలిపురంలో వనస్థలి కార్పెంటర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గత 29 సంవత్సరలుగా గణేష్ ఉత్సవములను నిర్వహించడం జరుగుతుంది ఈ సందర్బంగా కార్పెంటర్ అసోసియేషన్ అధ్యక్షులు కాంద్రేగుల శ్రీనివాస్ రావు మాట్లాడుతూ గణపయ్య స్వామి నవరాత్రి ఉత్సవమూల మండపం వద్ద విఘ్నశ్వర స్వామికి భక్తుల అందరు కలిసి స్వామివారిని మూర్తిని ప్రతిష్టించి ఏకదంతున్ని నామా జపంతో ఆర్తి, అభిషేకాలు అర్చనలు ధూపదీపనైవేద్యంలతో పూజించడం జరిగింది ఆధ్యాత్మికత వైపు చూపును బంధించేలా శ్రీ గణ నాథుని సంకీర్తలను పెద్దలను కాకుండా చిన్నారులను ఆకర్షించే విధంగా చేశారు అలాగే మన భారత దేశం మరియు సాంకృతి సంప్రదాయాలను ఆచరణలో ఉండే విధంగా మనల్ని చూసి ఇతర దేశాలు గౌరవించే విధంగా నుదిటి మీద కుంకుమ బొట్టు, వస్త్ర దరణలో కూడా ఆధ్యాత్మిక శోభను సంతరించుకుంది అనంతరం అన్నదాన కార్యక్రమం లో వేల సంఖ్యలో భక్తులు పాల్గొని స్వామి వారి తీర్థప్రసాదములు స్వీకరించడం జరిగింది మండప పరిసరాలలో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొనడం జరిగింది ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి వానంశెట్టి రామకృష్ణ,కోశాధికారి బి.టీ ప్రసాద్, కాలనీ వాసులు, భక్తులు, అసోసియేషన్ మెంబెర్స్ తదితరులు పాల్గొనడం జరిగింది

# గల్ఫ్ కార్మికుల కోసం గల్ఫ్ సంక్షేమ బోర్డు

- మరణించిన గల్ఫ్ కార్మికుల కుటుంబానికి 5 లక్షల ఎక్స్ గ్రేషియా
- ప్రజా భవన్‌లో జరిగే ప్రజా వాణిలో గల్ఫ్ బాధితుల కోసం ప్రత్యేక కౌంటర్ ఏర్పాటు
- గల్ఫ్ కార్మిక కుటుంబాల పిల్లలకు గురుకులాల్లో సీట్లు
- గల్ఫ్ కార్మికుల సంక్షేమం కోసం తీసుకోవల్సిన చర్యలపై సలహాలు, సూచనలు సమావేశంలో మంత్రి పొన్నం ప్రభాకర్





**హైదరాబాద్ ,సెప్టెంబర్ 14, నవభూమి ప్రతినిధి-** గల్ఫ్ కార్మికుల సంక్షేమం కోసం తీసుకోవాల్సిన చర్యలపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాలతో రవాణా మరియు బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అధ్యక్షతన గల్ఫ్ కార్మికులు అధికంగా ఉండే నియోజకవర్గ ఎమ్మెల్యేలు ఇతర ముఖ్య నేతలతో సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, టిపిసిసి ఎన్ఆర్ఐ సెల్ వినోద్ ఆధ్వర్యంలో రూపొందిన గల్ఫ్ బాధితులకు సంబంధించిన 5 అంశాల పై సమావేశంలో చర్చించారు. అందులో ప్రధానంగా గల్ఫ్ కార్మికుల సంక్షేమంపై అధ్యయనం చేయడానికి ప్రభుత్వం ఒక సలహా కమిటీ నీ ఏర్పాటు చేయాలని అందులో గల్ఫ్ ప్రభావిత ప్రాంత ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు , నాయకులు ఈ కమిటీ లో సభ్యులుగా నియమించి ఇందుకోసం జీవో విడుదల చేయాలని సూచించారు. హైదరాబాద్ ప్రజా భవన్ లో ప్రతి మంగళవారం , శుక్రవారం ప్రజావాణి లో గల్ఫ్ కార్మికుల కోసం ప్రవాసి ప్రజావాణి నిర్వహిస్తే బాగుంటుందని సూచించారు. మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ ప్రస్తుతం నిర్వహిస్తున్న ప్రజావాణి లో ఈనెల 20 వ తేది నుండి గల్ఫ్ కోసం ప్రత్యేక కౌంటర్ ప్రారంభిస్తామని తెలిపారు. గురుకుల పాఠశాలలో, కళాశాలలో గల్ఫ్ కార్మికుల పిల్లలకు గురుకులాల్లో చదవాలని అనుకునే వారికి 100 శాతం అడ్మిషన్ ఇచ్చేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన 7 డిసెంబర్ 2023 నుండి గల్ఫ్ దేశాల్లో మరణించిన కార్మికుల కుటుంబాలకు 5 లక్షల ఎక్స్ గ్రెషియా ఇచ్చేలా ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామని హామీ ఇచ్చారు. గతంలో చనిపోయిన వారి కుటుంబాలకు మానవతా దృక్పథంతో లక్ష రూపాయల ఎక్స్ గ్రేషియ ఇవ్వాలని %చీ=×% సెల్ సూచించింది. దీనిని తెలంగాణ ఏర్పడినప్పటి రోజు జూన్ 2 ,2014 లేదా ఏరోజు తీసుకుంటే బాగుంటుందనే దానిపై కమిటీ లు పలువురు సూచనలు చేశారు. సమావేశంలో పాల్గొన్న ఎమ్మెల్యేలు ఇతర ముఖ్య నేతలు పలు సలహాలు సూచనలు చేశారు. ఇప్పటికే తన వేములవాడ నియోజకవర్గానికి చెందిన గల్ఫ్ లో మృతి చెందిన రెండు కుటుంబాలకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సహకారంతో సిఎంఆర్ఎఫ్ నుండి వారికి ఎక్స్ గ్రేషియా ఇచ్చినట్లు ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ తెలిపారు. రైతు భీమా మాదిరి గల్ఫ్ భీమా ఉండాలని సూచించారు. పలువురు ఎమ్మెల్యేలు మాట్లాడుతూ ఈ మధ్యకాలంలో సింగపూర్ , మలేషియా కార్మికులు ఇబ్బందులు పడుతున్నారని సూచించారు. టీపిసిసి ఎన్ఆర్ఐ కన్వీనర్ ఇమిగ్రేషన్ 1982 యాక్ట్ లో గల్ఫ్ దేశాల్లో 18 దేశాలు ఉంటాయని అందులో సింగపూర్ లాంటి దేశాలు కూడా గల్ఫ్ కిందకి వస్తాయన్నారు. తెలంగాణ లో 150 ట్రేడ్ లైసెన్స్ మన్ పవర్ ఎక్సపోర్ట్ కంపెనీలు ఉన్నాయని సెట్విన్, టాంటం, న్యాక్ లాంటి వాటిపై ప్రజల్లో అవగాహన కల్పించాలనీ సూచించారు. ఏజెన్సీల పేరుతో మోసం జరుగుతుందని అలా జరగకుండా కఠినంగా వ్యవహరించాలని సూచించారు. గల్ఫ్ కార్మికులు చనిపోతే శవం రావడానికి వారం రోజులకు పైగా పడుతుందని దానిని 48 గంటల్లో ఇక్కడికి వచ్చేలా చూడాలని తెలిపారు. దేశంలో బెస్ట్ గల్ఫ్ పాలసీ కేరళ రాష్ట్రంలో ఉందని అక్కడ ఉన్న దానిని స్టడి చేయాలని సమావేశం దృష్టికి తీసుకొచ్చారు. కేరళ లో జీడీపీ కి ప్రధానంగా గల్ఫ్ కార్మికుల ద్వారా వస్తుందని తెలంగాణ లో కూడా జీడీపీ గల్ఫ్ కార్మికుల ద్వారా అభివృద్ధి జరగాలని సూచించారు.

సమావేశంలో ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్,ఎమ్మెల్యేలు డా,,సంజయ్ రేకులపల్లి భూపతి రెడ్డి , కెఆర్ నాగరాజు , మేడిపల్లి సత్యం, వాకిటి శ్రీహరి ముదిరాజ్ ,సీడ్స్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ అన్వేష్ రెడ్డి,మినరల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ ఈరవత్రి అనిల్ కాంగ్రెస్ పార్టీ నేతలు వెలిచాల రాజేందర్ రావు , వినయ్ రెడ్డి ఎన్నారై సెల్ చైర్మన్ వినోద్ ,తదితరులు పాల్గొన్నారు..

# లంబోదరుడి ఆశీస్సులు అందరిపై ఉండాలి

## మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్



**కుత్బుల్లాపూర్ ( నవభూమి ప్రతినిధి)** గణేష్ నవరాత్రి ఉత్సవాల సందర్భంగా నిజాంపేట్, బాచుపల్లి, ప్రగతి నగర్ లోని పలు గణేష్ మండపాలను మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ సందర్శించి, గణనాథులకి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు శ్రీశైలం గౌడ్ ను ఘనంగా సత్కరించారు. ఆ లంబోదరుని ఆశీస్సులతో విఘ్నాలన్ని తొలగిపోయి, ప్రజలంతా సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో ఉండాలని మాజీ ఎమ్మెల్యే శ్రీశైలం గౌడ్ ఆకాంక్షించారు. ఆయన వెంట కార్పొరేటర్ శ్రీనివాస్ రెడ్డి తదితర కాంగ్రెస్ నాయకులు ఉన్నారు

# అన్నదానం కార్యక్రమంలో పాల్గొన్న మాజీ జెడ్పిటిసి కొలన్ బాల్ రెడ్డి



**పటాన్ చెరు - నవభూమి ప్రతినిధి-** వినాయక మండపం దగ్గర ఏర్పాటు చేసిన అన్నదానం కార్యక్రమంలో జిన్నారం మాజీ జెడ్పిటిసి కొలన్ బాల్ రెడ్డి పాల్గొన్నరు.బొల్లారం మున్సిపల్ పరిధిలోని అంబేద్కర్ నగర్ లో ఏర్పాటు చేసిన వినాయకుని మండపం వద్ద అన్నదానం కార్యక్రమం ఏర్పాటు చేసారు. ఈ అన్నదానం కార్యక్రమంలో జిన్నారం మాజీ జెడ్పిటిసి కొలన్ బాల్ రెడ్డి పాల్గొని అన్నదానం చేసారు. ఈ కార్యక్రమంలో కాలనీ వాసులు నగేష్,కమిటీ సభ్యులు, కాలనీవాసులు పాల్గొన్నారు.

# రాష్ట్రంలో కుల గణన విషయమై చేపట్టే విధివిధానాల చర్చించులు



**హైదరాబాద్, సెప్టెంబర్ 14, నవభూమి ప్రతినిధి-** రాష్ట్ర పంచాయత్ రాజ్ సెక్రెటరీ శ్రీ లోకేష్ కుమార్ డి.ఎస్., ఐఏఎస్, కమిషనర్ శ్రీమతి అనితా రామచంద్రన్, ఐఏఎస్ డిప్యూటీ కమిషనర్ సుధాకర్ ఉదయం 11:30 గం. లకు తెలంగాణ బీసీ కమిషన్ కార్యాలయం కు విచ్చేసి తెలంగాణ బీసీ కమిషన్ ఛైర్మన్ శ్రీ జి.నిరంజన్, సభ్యులు శ్రీ రాపోలు జయప్రకాష్, తిరుమలగిరి సురేందర్, శ్రీమతి బాల లక్ష్మి సభ్యకార్యదర్శి శ్రీమతి బాల మాయ దేవి, ఐఏఎస్ గార్లతో సమావేశమై రాష్ట్రం లో కుల గణన విషయమై చేపట్టే విధివిధానాల గురించి సవివరంగా సుమారు రెండు గంటల పాటు చర్చించడం జరిగింది. అతి త్వరలో కులగణన విషయమై ఒక కార్యాచరణ ప్రకటించాలని భావించడం జరిగింది. తొందర్లో క్షేత్రస్థాయి పరిశీలనకు జిల్లాల వారిగా పర్యటించే షెడ్యూల్ విడుదల చేయడం జరుగుతుంది.

# దైవ చింతనతోనే మానసిక ప్రశాంతత: ఎమ్మెల్సీ శంభీపూర్ రాజ్





**కుత్బుల్లాపూర్ ( నవభూమి ప్రతినిధి)** నియోజకవర్గం దుండిగల్ మున్సిపాలిటీ బౌరంపేట లోని ల్యాండ్ మార్క్ 2 లో గణపతి నవరాత్రుల ఉత్సవాల భాగంగా అసోసియేషన్ సభ్యులు ఏర్పాటు చేసిన గణపతిని మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు సందర్శించారు. ఈ సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బౌరాంపేట్ పాక్స్ చైర్మన్ మిద్దెలు బాల్ రెడ్డి, సీనియర్ నాయకులు మురళి యాదవ్ విష్ణువర్ధన్ రెడ్డి బైండ్ల గోపాల్, కాలనీ ప్రెసిడెంట్ బాల్ రెడ్డి, వైస్ ప్రెసిడెంట్ రవి కోసరు, నాగేశ్వరరావు, జనరల్ సెక్రెటరీ రామకృష్ణ, జాయింట్ సెక్రటరీ జోన్స్, ప్రేమ్, మరియు కాలనీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా లైబ్రరీ ప్రారంభోత్సవం

## టి భీంసేన్ చైర్మన్, ఢిల్లీ పబ్లిక్ స్కూల్ కొల్లూర్, హైదరాబాద్ ఆధ్వర్యంలో





**వనస్థలిపురం నవభూమి ప్రతినిధి :** శనివారం రోజు జడ్పిహెచ్ఎస్ జలాల్పురం ఉన్నత పాఠశాలలో హిందీ భాష దినోత్సవం పురస్కరించుకొని పాఠశాలలోని ఎంఈఓ శాంతయ్య సార్ లైబ్రరీని ఓపెన్ చేయడం జరిగింది 30,000 రూపాయలు విలువగల లైబ్రరీ పుస్తకాలను టీ భీంసేన్ చైర్మన్ ఢిల్లీ పబ్లిక్ స్కూల్ కొల్లూరు హైదరాబాద్ వారు అందించారు ఎస్ ఏ హిందీ శ్రీలత మేడం12,000 విలువగల ప్రింటర్ కం స్కానర్ పాఠశాలకు ఇచ్చారు హిందీ భాష విశిష్టత చాలా గొప్పది హిందీ భాష వచ్చిన వారు అందరూ దేశం మొత్తం తిరగవచ్చని చెప్పారు ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు జి అశోక్ సార్ ఉపాధ్యాయ బృందం మరియు సిఆర్పిలు పాల్గొన్నారు

# వినాయక సన్నిధి భక్తుల పెన్నిధి, అన్నదాన కార్యక్రమంలో నగేష్ ముదిరాజ్







**వనస్థలిపురం నవభూమి ప్రతినిధి:** శనివారం రోజు ముషీరాబాద్ డివిజన్ లోని బాపూజీ నగర్, బకారం రామ్ నగర్ గుండులోని ఆనందనం హనుమాన్ దేవాలయం లో వినాయక చవితి సందర్భంగా ఏర్పాటు చేసిన పలు గణేష్ మండపాలన్ని దర్శించుకుని ప్రత్యేక పూజా మరియు అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్న బి ఆర్ ఎస్ రాష్ట్ర నాయకులు నగేష్ ముదిరాజ్ ఈ సందర్భంగా నగేష్ మాట్లాడుతూ తెలంగాణ ప్రజలంతా సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని గణనాధుని కోరినట్టు తెలిపారు కార్యక్రమంలో అంజి రెడ్డితో పాటు నాయకులు, ప్రజలు, భక్తులు తదితరులు పాల్గొన్నడం జరిగింది

# కూనా వెంకటేష్ గౌడ్‌కు టీపీసీసీ ప్రధాన కార్యదర్శి, సనత్ నగర్ నియోజకవర్గ ఇన్చార్జ్ డాక్టర్ కోటా నీలిమ నివాళులు

**ఖైరతాబాద్ సెప్టెంబర్ 14 (నవభూమి ప్రతినిధి)** టీపీసీసీ ప్రధాన కార్యదర్శి మరియు సనత్ నగర్ నియోజకవర్గ ఇన్‌చార్జ్ డాక్టర్ కోటా నీలిమ కూనా వెంకటేష్ గౌడ్ కు ఈ రాత్రి ఆయన నివాసంలో చివరి నివాళులు అర్పించారు. అనంతరం, ఆయన కుటుంబ సభ్యులను కలుసుకుని, వారి ఆకస్మిక మరణం పట్ల సంతాపాన్ని తెలియజేశారు. ఈ విషాద సమయంలో కుటుంబ సభ్యులకు మనోధైర్యం కలగాలని కోరుకున్నారు





# వక్ఫ్ బాధితులకు న్యాయం చేయండి

## జేపీసీ సభ్యురాలు డీకే అరుణకు వినతిపత్రం అందజేసిన బోడుప్పల్ కార్పొరేషన్ మేయర్ అజయ్ యాదవ్



**మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా (నవభూమి బ్యూరో) :** బోడుప్పల్ కార్పొరేషన్ పరిధిలో వక్ఫ్ బాధితుల సమస్యకు పరిష్కారం చూపేందుకు జేపీసీ తరుపున చొరవ తీసుకోవాలని బోడుప్పల్ కార్పొరేషన్ మేయర్ తోటకూర అజయ్ యాదవ్ జేపీసీ సభ్యురాలు డీకే అరుణను కోరారు. శనివారం నాడు వక్ఫ్ బాధితుల సమస్యపై అద్యయనం చేసేందుకు గాను బోడుప్పల్ కార్పొరేషన్ అర్ఎన్ఎస్ కాలనీలో ఏర్పాటు చేసిన సమావేశంలో బోడుప్పల్ కార్పొరేషన్ మేయర్ తోటకూర అజయ్ యాదవ్ పాల్గొని వక్ఫ్ భూ సమస్యకు గల కారణాలతో కూడిన వినతిపత్రం అందించారు. గత పాలకులు చేసిన పాపాలే ఇప్పుడు పది వేల కుటుంబాలకు శాపంగా మారిందని తెలిపారు. వక్ఫ్ భూమి నుండి ఈ భూములను విముక్తి చేసేందుకు రాజకీయాలకు అతీతంగా సమిష్టిగా కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు సింగిరెడ్డి పద్మారెడ్డి, కుంభం కిరణ్ కుమార్ రెడ్డి, భూక్య సుమన్ నాయక్, కాంగ్రెస్ పార్టీ నాయకులు కొత్త కిషోర్ గౌడ్, జేఏసీ నాయకులు పాల్గొన్నారు.

# ప్రైవేట్ ఐటిఐలలో ప్రవేశానికి అడ్మిషన్స్ ప్రకటన విడుదల



**ఖైరతాబాద్ సెప్టెంబర్ 14 (నవభూమి ప్రతినిధి)** రంగారెడ్డి మేడ్చల్ జిల్లాలోని ప్రైవేట్ ఐ టి లలో ప్రవేశానికి అడ్మిషన్స్ ని చేపడుతున్నట్లు కాకతీయ ఐటిఐ మరియు శ్రీ అరబిందో ఐటిఐ కరస్పాండెంట్ తెలంగాణ ప్రైవేట్ ఐటిఐ సెక్రటరీ ఒక పత్రికా ప్రకటన విడుదల చేశారు. 2024- 25 కి గాను పదవ తరగతి పాసై 18 సంవత్సరాలు దాటిన యువతీ యువకులు ఐటిఐ లలో ప్రవేశానికి అర్హులని తెలియజేశారు ఎలక్ట్రిషన్ ఎలక్ట్రానిక్స్ ఫిట్టర్ డీజిల్ మెకానిక్ తదితర కోర్సులలో దరఖాస్తులు నాకు అందిస్తున్నట్లు ఈ సందర్భంగా పత్రికా ప్రకటనలో తెలిపారు ఈనెల 20 తారీకు వరకు అడ్మిషన్స్ లు కొనసాగుతాయని ఇంట్రెస్ట్ ఉన్న అభ్యర్థులు టెన్త్ క్లాస్ ఒరిజినల్ సర్టిఫికెట్స్ తో ఈ ఇంటర్వ్యూకి హాజరు కావచ్చని స్పాట్ అడ్మిషన్ తీసుకోవచ్చునని. తెలిపారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేటి సాంకేతిక రంగంలో ఎక్కువగా టెక్నికల్ కోర్సులకి ప్రాధాన్యత ఉండటం వలన ఐటిఐ లకు కూడా డిమాండ్ పెరుగుతుందని అలాగే ప్లేస్మెంట్స్ కూడా ఉపాధి అవకాశాలు కూడా ఆర్టీసీలో రైల్వేలో తదితర పారిశ్రామిక సంస్థలలో లభిస్తున్నాయని ఈ సదవకాశాన్ని ఎస్సీ ఎస్టిబిసి తదితర యువతీ యువకులు ఉపయోగించుకోవాలని ద్వారా ఉపాధి అవకాశాలు మెరుగుపరచుకోవాలని ఈ సందర్భంగా విజ్ఞప్తి చేస్తూ ఇతర వివరాల కోసం9394789962 తోట గణేష్ 917893984999 ఈ నెంబర్లో ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు సంప్రదించాలని కోరారు

# సెంచరీలో హిందీ దినోత్సవం వేడుకలు

**కల్లూరు, నవభూమి, సెప్టెంబర్ 14:** స్థానిక సెంచరీ టెక్నో పాఠశాలలో శనివారం హిందీ భాష దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థినీ విద్యార్థులకు హిందీ భాషా గొప్పతనాన్ని వివరించి, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. దీనిలో భాగంగా వ్యాస రచన, స్పీచ్, నృత్య ప్రదర్శనలతో హిందీ భాషా గొప్పతనాన్ని అందరికి తెలిసేలా విద్యార్థులు ప్రదర్శించారు.

# కౌశిక్ రెడ్డి వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నామం




**హైదరాబాద్, సెప్టెంబర్ 14, నవభూమి ప్రతినిధి-** హైదరాబాదులో నివసిస్తున్న వారిని రాజకీయ లబ్ధి కోసం ఇద్దరు ప్రజాప్రతినిధుల మధ్య ఘర్షన్లో విభజన నేపథ్యంలో స్వార్థ రాజకీయాలతో పబ్బం గడపడానికి శాసనసభ్యుడు హుజూరాబాద్ శాసనసభ్యుడు కౌశిక్ రెడ్డి వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నామని తెలంగాణ రాష్ట్ర కమ్మ రాజకీయ ఐక్యవేదిక అధ్యక్షులు గోపాల విద్యాసాగర్ చెప్పారు సోమాజిగూడ ప్రెస్ క్లబ్ లో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ మనం తెలంగాణ నివసిస్తున్న మిమ్ములను సెటిలర్స్ అంటూ ప్రజలు రెచ్చగొడుతూ వారి మధ్య చిచ్చు పెడుతడం దుర్మార్గమైన చర్య అని ఆయన ఖండించారు విదేశాల్లో స్థిరపడి ఉద్యోగ ఉపాధి విద్య విదేశాలలో నివసిస్తున్న వారిని సెటిలర్స్ అంటే భావ్యంగా ఉంటుందని, తెలంగాణ రాష్ట్రంలో కొన్ని సంవత్సరాలుగా జీవిస్తున్న తమను సెటిలర్స్ అనడం సరియైనపద్ధతి కాదని ఇది రాజకీయ మంచిది కాదని ఆయన అన్నారు తెలంగాణ రాష్ట్రంలో ఓ కోడ్ 80 లక్షల మంది జీవిస్తున్న తమను సెట్లర్స్ అనే పదం మంచిది కాదని ఆయన అన్నారు బీఆర్ఎస్ నేతలు క్షేమాపన చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు తెలంగాణలో నాలుగు కోట్ల మంది జీవిస్తుంటే హైదరాబాదులోని 80 లక్షల మంది సెటిలర్స్ గా చెప్పడం మంచి పద్ధతి కాదని ఆయన అన్నారు ఈ సమావేశంలో అన్నె సత్యనారాయణ, వివిఎస్ చౌదరి, రవీంద్రబాబు వెంకటేశ్వర్లు ,బోడి మధుసూదన్, శ్రీనివాసరావు, పోసాని శ్రీనివాస్ ,రాయపాటి ప్రదీప్ ,అజయ్ తదితరులు పాల్గొని ప్రసంగించారు

# మహా అన్నదాన కార్యక్రమం

## ముఖ్యఅతిథి : జిహెచ్ఎంసి కార్పొరేటర్, కల్లెం నవజీవన్ రెడ్డి

**ఎల్బీనగర్-నవభూమి ప్రతినిధి:** మహా గాయత్రి జిహెచ్ఎంసి లేఅవుట్ అసోసియేషన్ వినాయక చవితి ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహణ,ఈ కార్యక్రమానికి,అధిక సంఖ్యలో భక్తులు,వచ్చేసి, తీర్థప్రసాదాలను, స్వీకరించనైనది కార్పొరేటర్ మాట్లాడుతూ దానంలో దానం అన్నదానం గొప్పది ఈ కార్యక్రమాలు పుణ్యక్షేత్రాలలో ప్రతిరోజు నిర్వహించడం జరుగుతోంది ఆకలి తీర్చిన వారికి పరోక్షంగా ఆ భగవంతుడు ఆర్థిక ధన అభివృద్ధి కలగజేస్తాడు, పూర్వకాలము నుండి అన్నం అడిగిన వారికి దానం చేసిన వారిని మనం చూస్తూనే ఉన్నాము అదే తరహాలో వినాయక ఉత్సవాలలో కూడా అన్నదాన కార్యక్రమం నిర్వహించిన వారికి సకల పనులు సక్రమంగా జరుగును అని తెలియజేశారు ఈ కార్యక్రమంలో కాలనీ అధ్యక్షులు, సతీష్ కుమార్, ఉత్సవ కమిటీ అధ్యక్షులు, దేవ్ సింగ్, జనరల్ సెక్రెటరీ, లింగం, సతీష్ కుమార్, చుక్కారెడ్డి,రంగారెడ్డి,మధు, రామ్ రెడ్డి, జగ్గారెడ్డి,శంకర్, భగవంతు, బలరాం రెడ్డి రంగారెడ్డి, ఉమాకాంతరావు, కాలనీవాసులు, భక్తులు, తదితరులు పాల్గొన్నారు





# తెలంగాణ పామ్ ఆయిల్ రైతులకు భారీ ఊరట



**హైదరాబాద్, సెప్టెంబర్ 14, నవభూమి ప్రతినిధి-** తెలంగాణ పామ్ ఆయిల్ రైతులకు భారీ ఊరట. మంత్రి తుమ్మల విజ్ఞప్తి కి స్పందించిన కేంద్ర ప్రభుత్వం దిగుమతి సుంకాన్ని 5.5% నుండి 27.5% కు పెంచుతూ కేంద్రం ఉత్తర్వులు. కేంద్ర వ్యవసాయ శాఖ మాత్యులు శివరాజ్ సింగ్ చౌహాన్ కి రాష్ట్ర రైతుల తరపున కృతజ్ఞతలు తెలియజేసిన మంత్రి తుమ్మల.

# కాంగ్రెస్ జిల్లా కార్యాలయంలో ఘనంగా పుట్టినరోజు వేడుకలు జరుపుకున్నా చల్లా





**మహేశ్వరం నవభూమి ప్రతినిధి:** రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, టియూఎఫ్ఐడిసి చైర్మన్ చల్ల నరసింహా రెడ్డి పుట్టినరోజు వేడుకలలో పాల్గొన్న షాద్నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్, ముదిరాజ్ కార్పొరేషన్ చైర్మన్ జ్యనేశ్వర్, జిల్లా సీనియర్ నాయకులు,వివిధ కార్పొరేషన్ చైర్మన్లు, మీర్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ ఫ్లోర్ లీడర్ చల్ల బాల్ రెడ్డి, 10వ డివిజన్ కార్పొరేటర్ ముద్ద పవన్ కుమార్,హనుమాన్ టెంపుల్ మాజీ డైరెక్టర్ వెంకటేష్ గౌడ్, సీనియర్ నాయకులు కిసరి యాదిరెడ్డి,ఏడుదొడ్ల సురేందర్ రెడ్డి, కాంటెస్టెడ్ కార్పొరేటర్ శేఖర్ రెడ్డి, పరుశరామ్,ప్రభాకర్ రెడ్డి సుభాష్ రెడ్డి విజయ్ వర్ధన్ రెడ్డి మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది

# మూడురోజులు కట్టమైసమ్మ రోడ్డు బంద్

**కుత్బుల్లాపూర్ ( నవభూమి ప్రతినిధి)** సూరారం కట్టమైసమ్మ రోడ్డు మూడు రోజులు మూసివేసి ఉంటుందనీ జీడిమెట్ల ట్రాఫిక్ సిఐ శ్రీనివాస్ తెలిపారు. బహుదూర్ పల్లి సూరారం జంక్షన్ వద్ద వాహనాల ను డైవర్ట్ చేస్తున్నామన్నారు. దూలపల్లి రోడ్డు నుంచి బాలానగర్ వేళ్లాలన్నారు. బాలనగర్ వచ్చే వారు సూరారం విలేజ్ నుంచి గండి మైసమ్మ వరకు వాహనాల ను మళ్లించి నట్టు సిఐ తెలిపారు

## గణపతి నవరాత్రులను భక్తిశ్రద్ధలతో జరుపుకోవాలి





**కుత్బుల్లాపూర్ ( నవభూమి ప్రతినిధి)** గణపతి నవరాత్రులను భక్తిశ్రద్ధలతో జరుపుకోవాలని డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్ కోరారు. గణేష్ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా నిజాంపేట్ మునిసిపల్ కార్పొరేషన్ పరిధిలో ప్రగతి నగర్ 22వ డివిజన్ లో ఛత్రపతి శివాజీ పార్క్ లో ఎన్ఆర్ఐ కాలనీ యూత్ అసోసియేషన్ ఏర్పాటు చేసిన వినాయక మండపంలో నిర్వహించిన పూజ కార్యక్రమాల్లో డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్ ప్రత్యేక పూజలునిర్వహించారు. ఈ కార్యక్రమంలో నాయకులు సాంబశివారెడ్డి, బొబ్బ శీను స్థానిక ప్రజలు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## గణనాథుని ప్రత్యేక పూజలు నిర్వహించిన

### బిజెపి నాయకులు భరత్ సింహా రెడ్డి





**కుత్బుల్లాపూర్ (నవభూమి ప్రతినిధి)** నియోజకవర్గ పరిధిలోని కుత్బుల్లాపూర్ గ్రామం,రుక్మిణి ఎస్టేట్స్,ఫస్ట్ ఎవెన్యూ కాలనీ,ఎం.ఎన్ రెడ్డి నగర్,వెంకన్న హిల్స్,వాని నగర్,జీడిమెట్ల ఇండస్ట్రియల్ ఏరియా, కాలనీల బస్తీ వాసుల ఆహ్వానం మేరకు విచ్చేసి గణనాదుడిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించి తదుపరి అన్నదాన కార్యక్రమాలలో పాల్గొన్న బీజేపీ మేడ్చల్ అర్బన్ జిల్లా కార్యదర్శి చెరుకుపల్లి భరత్ సింహ రెడ్డి. తదతరులు పాల్గొన్నారు

# విఘ్నేశ్వరుడి ఆశీస్సులు అందరిపై ఉండాలి

- మల్కాజిగిరి పార్లమెంట్ ఎంపి ఇన్‌చార్జీ : సునీతా మహేందర్ రెడ్డి
- అన్నదానం కార్యక్రమం ప్రారంభం

**కుత్బుల్లాపూర్ ( నవభూమి ప్రతినిధి)** వినాయక చవితి సందర్భంగా నిజాంపేట్ పాత గ్రామపంచాయతీ వద్ద గత 22 సంవత్సరాలుగా గణనాథుని ఘనంగా పూజలు నిర్వహిస్తూ అంగరంగ వైభవంగా అన్నదానాలు నిర్వహిస్తున్నారు. అదేవిధంగా ఈరోజు మల్కాజ్గిరి పార్లమెంట్ కాంగ్రెస్ ఎం.పీ ఇంచార్జ్ పట్నం సునీత మహేందర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కొలన్ శ్రీనివాస్ రెడ్డి గణనాథుని ప్రత్యేక పూజలో పాల్గొని పూజలు నిర్వహించి నిజాంపేట్ ప్రజలు ఆయురారోగ్యాలతో సుఖ సంతోషాలతో వర్ధిల్లాలి ఆ స్వామివారి ఆశీస్సులు ఎల్లప్పుడూ తోడు ఉండాలని కోరుతూ పూజలో పాల్గొనడం జరిగింది. అనంతరం అన్నదాన కార్యక్రమం ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమంలో భక్తులు భారీగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో వినాయక యూత్ అసోసియేషన్ గ్రామపంచాయతీ కమిటీ సభ్యులు మరియు గ్రామ ప్రజలు పాల్గొనడం జరిగింది. ఈరోజు వినాయక చవితి సందర్భంగా నిజాంపేట్ పాత గ్రామపంచాయతీ వద్ద గత 22 సంవత్సరాలుగా గణనాథుని ఘనంగా పూజలు నిర్వహిస్తూ అంగరంగ వైభవంగా అన్నదానాలు నిర్వహిస్తున్నారు. అదేవిధంగా ఈరోజు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కొలన్ శ్రీనివాస్ రెడ్డి మరియు కొలన్ నరసింహారెడ్డి గణనాథుని ప్రత్యేక పూజలో పాల్గొని పూజలు నిర్వహించి నిజాంపేట్ ప్రజలు ఆయురారోగ్యాలతో సుఖ సంతోషాలతో వర్ధిల్లాలి ఆ స్వామివారి ఆశీస్సులు ఎల్లప్పుడూ తోడు ఉండాలని కోరుతూ పూజలో పాల్గొనడం జరిగింది. అనంతరం అన్నదాన కార్యక్రమం ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమంలో భక్తులు భారీగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో వినాయక యూత్ అసోసియేషన్ గ్రామపంచాయతీ కమిటీ సభ్యులు మరియు గ్రామ ప్రజలు పాల్గొనడం జరిగింది. ఈరోజు వినాయక చవితి సందర్భంగా ఇందిరమ్మ కాలనీ ఫేస్ 2 లోని అన్నదాన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కొలన్ శ్రీనివాస్ రెడ్డి పాల్గొనడం జరిగింది. ఇందిరమ్మ కాలనీ ఫేస్ 2 ప్రజలు సుఖ సంతోషాలతో వర్ధిల్లాలి ఆ స్వామివారి ఆశీస్సులు ఎల్లప్పుడూ వారిపై ఉండాలని కోరుతూ ప్రత్యేక పూజ చేసి అన్నదాన కార్యక్రమం కే.ఎస్.ఆర్ చేతుల మీదుగా ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పంగా శ్రీనివాసరావు నరసింహ యాదవ్, సురేష్, కోటేశ్వరమ్మ, కృష్ణంరాజు, మల్లేశ్వర్, ఎం.శ్రీనివాసరావు, శ్రీనివాసరాజు మీసాల రాజు, ఇస్మాయిల్ తదితరులు పాల్గొన్నారు.































# మోటపోతుల దయాకు నివాళి అర్పించిన లేళ్ల

**జూలూరుపాడు, సెప్టెంబర్ 14 (నవభూమి)** మండలం వెంగన్నపాలెం ఎస్సీ కాలనీ కి చెందిన మోటపోతుల దయ శనివారం స్వర్గస్తులైనారు. విషయం తెలుసుకుని కాంగ్రెస్ పార్టీ నాయకులు లేళ్ల వెంకట రెడ్డి వారి గృహానికి వెళ్లి భౌతిక కాయాన్ని సందర్శించి పూల మాలలతో ప్రగాఢ సానుభూతి,సంతాపం తెలిపారు.నివాళులు అర్పించిన వారిలో వెంగన్నపాలెం మాజీ ఎంపీటీసీ దుద్దుకూరి మధుసూదన్ రావు, కాంగ్రెస్ నాయకులు వేల్పుల నరసింహారావు,దొండపాటి శ్రీనివాసరావు (వాసు), ముత్తినేని గోపి,దుద్దుకూరి నరసింహారావు, శిరంశెట్టి నరసింహారావు, భూపతిరావు,పత్తిపాటి మోహన్, దేవదానం, మిర్యాల కిరణ్ కుమార్,మాడుగుల నాగరాజు,గుంటక నరసింహారావు, దాసరి చెన్నాలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

**నివాళులు అర్పించిన మాల మహానాడు నాయకులు** మోటపోతుల దయ మృతి కి సంతాప సూచకంగా మాల మహానాడు నాయకులు ఘన నివాళి అర్పించారు.మండల అధ్యక్షులు బుడిపూడి ప్రభాకర్,, పత్తి పాటి దావీదు,కమలాకర్,నరేష్, సామేలు తది తరులు పాల్గొన్నారు.

# మంచినీటి బోర్డును ప్రారంభించిన మాజీ కార్పొరేటర్ సురేష్ రెడ్డి







**కుత్బుల్లాపూర్ ( నవభూమి ప్రతినిధి)** సాయిబాబా నగర్ పాండు బస్తీలో నీటి కొరత పోచమ్మ తల్లి ఆలయ పునర్నిర్మాణా పనులకు నీటి కొరత ఏర్పడుతుందని స్థానిక నాయకుల వినతి మేరకు నీటి సౌకర్యార్థం వెంటనే కార్పొరేటర్ తన స్వంత నిధులతో బోర్ డ్రిల్ వేయించి బోర్ మోటార్ ను అందించి ఈరోజు స్థానికులతో కలిసి బోర్ మోటర్ ను ప్రారంభించిన మాజీ కార్పొరేటర్ సురేష్ రెడ్డి ఈ సందర్బంగా సురేష్ రెడ్డి మాట్లాడుతూ స్థానికులకు ఎల్లపుడు అందుబాటులో ఉంటూ నావంతు సహాయ సహకారాలు అందిస్తూ ఉంటాను అని అన్నారు. స్థానికులు గుడి కమిటీ సభ్యులు సురేష్ రెడ్డి ని ఘనంగా సన్మానించారు. మాకు మీరు ఎల్లపుడు ఇలాగే ఉండాలని మేము పార్టీలకి అతీతంగా మీ వెంట ఉంటామని స్థానికులు తెలిపారు. ఈ కార్యక్రమంలో డివిజన్ ప్రధాన కార్యదర్శి శివాజీ,బస్తీ వాసులు పాండు గౌడ్ , కృష్ణ, తిరుపతి,ప్రభాకర్,లక్ష్మి, శంకర్, కిషన్ చారి, సుధాకర్,శ్రీశైలం, చాంద్ బీ, గుడి కమిటీ సభ్యులు పాల్గొన్నారు





# వైజ్ఞానిక ప్రదర్శనలతో విద్యార్థుల ప్రతిభకు దోహదం


**కుత్బుల్లాపూర్ ( నవభూమి ప్రతినిధి)** సుభాష్ నగర్ పరిధిలో వివేకానంద పాఠశాలలో పేరెంట్స్ టీచర్స్ సమావేశంలో 2వ, తరగతి చదువుతున్న విద్యార్థులచే సైన్స్ షోను ఏర్పాటు చేశారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు యం శ్రీనివాస్ గౌడ్ ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ చిన్నప్పటి నుంచే సృజనాత్మకత ఆలోచనకు పదును పెడితే భవిత బాగుంటుందని అలానే వైజ్ఞానిక ప్రదర్శనలు విద్యార్థుల్లో దాగి ఉన్న తెలివితేటలు వెలుగు తీయడానికి దోహదపడతాయని అన్నారు. ముఖ్యంగా సైన్సులో పాల్గొన్న ప్రతి విద్యార్థి ఒక సైంటిస్ట్ గా ఫీల్ అవుతూ వారు తయారు చేసిన నమూనాని చాలా చక్కగా అర్ధ వివరణ చేశారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో భాగంగా పాఠశాల కరెస్పాండెంట్ ఎం. సునీత, వైస్ ప్రిన్సిపాల్ లత, ఉపాధ్యాయులు, విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.















# ట్రస్మా ఆధ్వర్యంలో నల్గొండ జిల్లా ఉత్తమ ఉపాధ్యాయులకు పురస్కారాలు

**నల్లగొండ–నవభూమి:** చినవెంకట్రెడ్డి ఫంక్షన్ హాల్ లోట్రస్మా టౌన్ బాడీ ఆధ్వర్యంలో నల్గొండ డివిజన్ ప్రైవేట్ స్కూల్స్ టీచర్స్ కు టీచెర్స్ సందర్భంగా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు సన్మానం జరిగింది.162 మంది ఉపాధ్యాయులకు అతిడులచేతిమీదుగా సన్మానం జరిగింది.గవర్నమెంట్ టీచర్స్ కు గవర్నమెంట్ అధికారులు నిర్వహిస్తారు,కానీ ప్రైవేట్ టీచర్స్ కు ఈ ప్రోగ్రాం ప్రభుత్వము నిర్వహించుటలేదు.దీనిని దృష్టిలో ఉంచుకుని ఈ కార్యక్రమం నిర్వహించింది.ఈ కార్యక్రమానికి గెస్ట్ లుగా మున్సిపల్ ఛైర్మెన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి,జిల్లా విద్యా శాఖాధికారి %ఎ%. భిక్షపతి గారు,%ూబ్రా% రాములు నాయక్ జూలూరు రమేష్ సంపత్ మరియు గ్రీన్ ఆంబోసిడర్అఫ్ తెలంగాణ ట్రస్మా రాష్ట్రసలహాదారులుకోమటిరెడ్డిగోపాల్రెడ్డి హాజరు అయ్యారు. ప్రైవేట్ స్కూల్స్ ట్రస్మ స్టేట్ అడివైజర్ కొలనుపాక రవికుమార్, జిల్లా అధ్యక్షులు ముక్కామల రామ్మోహన్.స్పోకస్ పర్సన్ శ్యాంసుందర్ రెడ్డి.టౌన్ అధ్యక్షులు పోలాజ్ని నాగేందర్,ఫయాజ్ జానారెడ్డి,గణేష్,బీజుజోన్స్ రమేష్ రెడ్డి. యాదయ్య,కనగ్గల్ వెంకన్న,పాల్గొన్నారు. డీఇఓ మాట్లాడుతూ విద్యార్థి లో పరివర్తన నే విద్యనేర్చుకోవడం,జాతినిర్మనం ఉపాధ్యాయుల చేతిలో ఉంటుదని అన్నారు









